

1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

12 పేజీలు , ఆదివారం | డిసెంబర్ 03, 2023 | www.navatelangana.com

ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి



పేజీలు 9లో

గాయత్రి నగర్ బ్యాంక్ కాలనీలో పర్యావరణ ర్యాలీ



పేజీలు 12లో

కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

- కౌంటింగ్‌కు 14 టేబుల్ ఏర్పాటు
- మూడంచెల బందోబస్తు
- ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో 15 నియోజక వర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. కౌంటింగ్ నేపథ్యంలో శనివారం సికింద్రాబాద్ వెస్లీ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజక వర్గం కౌంటింగ్ సెంటర్ ఏర్పాట్లను ముందుగా పరిశీలించారు. అనంతరం అంబర్ పేట్ జీహెచ్ఎంసీ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మలక్ పేట్ కౌంటింగ్ సెంటర్, ప్రొ.జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్, ఉస్మా నియా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన సికింద్రాబాద్ కౌంటింగ్ సెంటర్, దోమల గూడ ఏ.వి కాలేజ్‌లో ఏర్పాటు చేసిన ముషీరా బాద్ కౌంటింగ్ సెంటర్, నారాయణగూడ రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి ఉమెన్స్ కాలేజ్ (జి.ఎఫ్ అండ్ ఓపెన్ గ్రౌండ్) ఏర్పాటు చేసిన అంబర్ పేట్ కౌంటింగ్ సెంటర్ లను జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ పరిశీలించారు. ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్‌లో ఏర్పాటు చేసిన సనత్ నగర్ కౌంటింగ్ సెంటర్ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్యా తో కలిసి ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ కౌంటింగ్ సెంటర్ లోకి ఎవ్వరికీ సెల్ ఫోన్లు అనుమతి లేదని తెలిపారు. ఏజెంట్లు, కౌంటింగ్ నియమించిన సిబ్బంది అందరూ ఉదయం 5 గంటల వరకు కౌంటింగ్ సెంటర్‌కు రావాలని తెలిపారు. కౌంటింగ్‌కు 14 టేబుల్ ఏర్పాటు చేయగా, మూడంచెల బందోబస్తు, మొదటి దశలో సివిల్ పోలీస్, రెండవ దశలో స్టేట్ ఆర్మీ పోలీస్, మూడవ దశలో కేంద్ర బలగాలు ఉంటాయని తెలిపారు. ఉదయం 8 గంటలకు పోస్ట ల్ బ్యాలెట్ లెక్కింపు, ఉదయం 9 గంటలకు ఈ.వీ.ఏంల లెక్కింపు ప్రారంభం అవుతుంది. ఉదయం 9:30 గంటలకు మొదటి రౌండ్ ఫలితాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మొత్తం కౌంటింగ్ ప్రక్రియ సాయంత్రం వరకు ముగుస్తుందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఒక్కో నియోజకవర్గానికి ఒక సాధారణ పరిశీలకులను నియమించిందని, సాధారణ పరిశీలకుల పర్యవేక్షణలో కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

కుత్బుల్లాపూర్ గడ్డ ఎవరి అడ్డగా మారనుందో!

- నేడు తెలువనున్న అభ్యర్థుల భవితవ్యం
- బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీల మధ్య త్రిముఖ పోటీ నెలకొంది
- పోలింగ్ సరళి పై అంచనాలు చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులు



5లో...

సీపీఐ(ఎం)కు ఓటెత్తిన జనం

- ఓటుకు, నోటుకు అతీతంగా సీపీఐ(ఎం)కు ప్రజాధారణ
- నేడు ఓట్ల లెక్కింపులో తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

12లో

ప్రభుత్వ భూములో... యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

- కాప్రా మండలంలో భూకబ్జాదారుల ఆగడాలు
- సర్వేనెంబర్ 199 లో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు
- పట్టించుకోని కాప్రా మండల రెవెన్యూ అధికారులు

7లో...

ఎన్నికల ఫలితాలు...
బెట్టింగ్‌ల జోరు

- ఉత్కంఠంగా మారిన ఎన్నికలు
- ఎన్నికల తంతు ఒక ఎత్తైతే.... ఫలితాల వెల్లడి మరో తంతుగా
- ఫలితాలపై అభ్యర్థుల్లో గుబులు
- ఫలితాల కోసం ఉత్కంఠంగా ప్రజలు ఎదురుచూపులు



7లో...

కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి

- డీఆర్‌సీ సెంటర్‌ను సందర్శించిన సీపీ, కమిషనర్‌ల పలు సూచనలు, సలహాలు..
- 12 గంటల వరకు ఫలితం వచ్చే అవకాశం

2 లో...



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
ఆదివారం | డిసెంబర్ 03, 2023 | www.navatelangana.com

మాజీ ఎంపీపీ మృతి



నవతెలంగాణ-కుల్కచర్ల

మండల కేంద్రం దాస్య నాయక్ తండాకు చెందిన మాజీ ఎంపీపీ మంగ్యా నాయక్ శనివారం మృతి చెందాడు. స్థానిక నాయకులు ఆయన మృదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... మండలాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లి అభివృద్ధి చేశారని ఆయన మృతి మండల ప్రజలకు తీరని లోటు అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, తండా ప్రజలు పాల్గొన్నారు.

నేడు ఫలితాలు



- మార్కెట్ కమిటీ గోదాంలో కౌంటింగ్ సెంటర్
- కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లూ పూర్తి
- మరికొన్ని గంటల్లో తేలనున్న అభ్యర్థుల భవితవ్యం



నవతెలంగాణ-పరిగి

వికారాబాద్ జిల్లాలోని 4 నియోజకవర్గాలకు సంబంధించిన ఫలితాలు మరికొన్ని గంటల్లో విడుదల కానున్నాయి. జిల్లాలో ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య గట్టి పోటీ నెలకొన్నది. హెూరాహెూరీగా సాగిన ఈ పోటీలో ఎవరు గెలుస్తారనేది నేడు తేలనుంది. రెండు రోజులుగా ఫలితాలపై నెలకొన్న ఉత్కంఠతకు నేడు తెర పడనుంది. వికారాబాద్ జిల్లాలోని పరిగి, వికారాబాద్, కొడంగల్, తాండూర్ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలను పరిగి పట్టణం మార్కెట్ యార్డులోని మార్కెట్ కమిటీ గోదాంలో ఏర్పాటు చేశారు. ఎందుకుగాను అధికారులు అన్ని ఏర్పాట్లూ చేశారు. ఆదివారం ఉదయం 8 గంటల కల్లా కౌంటింగ్ ప్రారంభం కానుంది. మొదటగా పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపు జరగనుంది. అనంతరం ఈవీఎంల లెక్కింపు కొనసాగనుంది.

అన్ని ఏర్పాట్లూ పూర్తి

జిల్లాలోని 4 నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ ఏర్పాట్లను పరిగి మార్కెట్ యార్డ్‌లోని మార్కెట్ కమిటీ గోదాంలో అధికారులు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశారు. పోటీలో నిలబడ్డ ఎమ్మెల్యే అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బంది తప్ప ఎవరూ లోపటికి రాకుండా బారికేట్లను ఏర్పాటు చేశారు. పాత్రికేయుల కోసం మీడియా పాయింట్, తాగునీటి సౌకర్యం, టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

జిల్లా వ్యాప్తంగా

వికారాబాద్ జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో 61 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. జిల్లాలో 1,133 బూతుల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో మొత్తం 9,60,376 మంది ఓటర్లకుగాను 7,46,123 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలోని ఒక నియోజకవర్గానికి ఒక రౌండ్‌కు 14 టేబుల్ల చొప్పున 4 నియోజకవర్గాలకు 85 రౌండ్లలో ఫలితాలు వెలబడునున్నాయి.

పరిగిలో..

పరిగి నియోజకవర్గంలో మొత్తం 15 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి టి. రామ్మోహన్ రెడ్డి మధ్య పోటీ నెలకొంది. నియోజకవర్గంలో 2,59, 422 మంది ఓటర్లు ఉన్నారు. 305 పోలింగ్ బూత్‌లో 1,98,548 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 2,920 ఓటు పోలయ్యాయి. మొత్తం 2,01,468 ఓట్లు పోలయ్యాయి 77,66శాతం ఓటింగ్ నమోదయింది. ఒక రౌండ్‌కు 14 టేబుల్ల చొప్పున, 305 పోలింగ్ బూతులకు 22 రౌండ్లలో లెక్కింపు జరగనుంది. పోస్టల్ బ్యాలెట్ ఒక రౌండ్‌తో కలిపి మొత్తం 23 రౌండ్లలో అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

కొడంగల్‌లో..

కొడంగల్ నియోజకవర్గంలో మొత్తం 13 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. ప్రధానంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి మధ్య పోటీ నెలకొంది. కొడంగల్ నియోజకవర్గంలో 2,36,625 మంది ఓటర్లు ఉన్నారు. 1,93,940 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1,165 మంది ఓటు వేయగా మొత్తం 1,95,105 ఓట్లు పోలయ్యాయి, 82.45 శాతం ఓటింగ్ నమోదయింది. 275 పోలింగ్ బూతుల గాను 14 టేబుల్ల చొప్పున 21 రౌండ్లలో ఫలితాలు వెలవడున్నాయి.

వికారాబాద్‌లో..

వికారాబాద్ అసెంబ్లీబరిలో 12 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్, బీఆంఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ మధ్య పోటీ నెలకొంది. వికారాబాద్ నియోజకవర్గంలో 2,28, 253 మంది ఓటర్లు ఉన్నారు. 1,72,486 మంది, పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1,810 మంది మొత్తం 1,74,296 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 76.36 శాతం పోలింగ్ నమోదయింది. 284 బూతులగాను రౌండ్‌కు 14 టేబుల్‌ల చొప్పున 21 రౌండ్‌ల్లో ఓట్ల లెక్కింపు జరగనుంది.

తాండూర్‌లో..





తాండూర్ నియోజకవర్గంలో అత్యధికంగా 21 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు బరిలో ఉన్నారు. అందులో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యాని మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి మధ్య గట్టి పోటీ నెలకొంది. నియోజకవర్గంలో మొత్తం 2,36, 076 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 1, 73,754 మంది తమ హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1,500 ఓట్లు పోలుకాగా మొత్తం 1,75,254 ఓట్లు పోలయ్యాయి 74.23 శాతం ఓటింగ్ నమోదయింది. నియోజకవర్గంలో 269 బూతులకుగాను 14 టేబుల్ల చొప్పున 20 రౌండ్లలో ఫలితాలు వెలవడున్నాయి.

లార్డ్స్ ఇంజనీరింగ్ కాలేజీలో లెక్కింపునకు సర్వం సిద్ధం

- రాజేంద్రనగర్, చేవేళ్ల, షాద్‌నగర్ శాసనసభ ఎన్నిక ఓట్ల లెక్కిపు
- పోలీసుల నిఘాలో లార్డ్స్ కాలేజీ ప్రాంతం











నవతెలంగాణ-గండిపేట్

నేడు ఓట్ల లెక్కింపునకు ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట్ మండలం బండ్లగూడ కార్పొరేషన్‌లోని లార్డ్స్ ఇంజనీరింగ్ కాలేజీలో లెక్కింపు ఏర్పాటుకు పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల అధికారితో పాటు ఎన్నికల అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు. లార్డ్స్ ఇంజనీరింగ్ కాలేజీలో రాజేంద్రనగర్, చేవెళ్ల, షాద్‌నగర్ నియోజక వర్గాల అభ్యర్థులకు సంబంధించిన ఓట్లను లెక్కించనున్నారు. ఉదయం 8 గంటల 30 నిమిషాలకు లెక్కింపు ప్రారంభమవుతుందని అధికారులు చెప్పారు. లెక్కింపు పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్‌తో పాటు పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఓట్ల లెక్కింపు మరో కొన్ని గంటల్లో ప్రారంభం కావడంతో గెలుపు, ఓటములపై లెక్కలు వేసుకుంటున్నారు. విజయంపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలతో పాటు బీఎస్పీ అభ్యర్థి సై తం రేసులో ఉన్నారు. అభ్యర్థులతో పాటు పార్టీల నా యకులు గెలుపు ఓటములపై లెక్కలు వేసుకుంటున్నారు. రాజేంద్రనగర్‌లో త్రిముఖ పోటీ ఉండటంతో ఎవరు బయట పడతారో అన్న చర్చా జోరుగా సాగుతుంది. హిమాయత్‌సాగర్‌లోని లార్డ్స్ ఇంజనీరింగ్ కళాశాల్లో ఓట్ల లెక్కింపు రాజేంద్రనగర్, చేవేళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గ అభ్యర్థుల ఓట్లను లెక్కించేందుకు అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తాగు నీటితో పాటు విద్యుత్ వసతి, మరుగుదొడ్ల ఏర్పాటు, కౌంటింగ్ టెబుల్స్, ఇతర వసతులను ఏర్పాటుపై ఎన్నికల అధికారులు పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండ అన్ని ఏర్పాట్లు చేశారు. లెక్కింపు కేంద్రాల వద్ద అదనపు భద్రతతో పాటు స్ట్రాంగ్ రూములు, సీసీ కెమెరాలు నిరంతర పర్యవేక్షణ ప్రక్రియను చేసేందుకు ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బంది, అభ్యర్థులు, ఏజెంట్లను రాకపోకల కోసం వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేశారు. ఓట్ల లేక్కింపు సజావుగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకకంటున్నట్టు రాజేంద్రనగర్ ఎన్నికల అధికారులు తెలిపారు.

పాల బిల్లులు రాక రైతులకు ఇబ్బందులు

- పాల ఉత్పత్తి నిర్వాహకులు శివశంకర్



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని దాదాపూర్ గ్రామ విజయ డెయిరీ పాల ఉత్పత్తి దారులకు నెల రోజులు అవుతున్న పాల బిల్లులు రాక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని శివశంకర్, చందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయ డెయిరీ ఆధ్వర్యంలో పాల ఉత్పత్తిదా రులకు 15 రోజులకు ఒకసారి బిల్లులు అందవలసి ఉండగా నెల రోజులవుతున్న ఇప్పటివరకు బిల్లులు అంద లేదన్నారు. రైతులకు 3 లక్షల వరకు బిల్లులు అందవలసి ఉందని తెలిపారు. రోజు కష్టించి పాలు పోసే రైతులకు కుటుంబ పోషణ భారంగా మారుతుందని, విజయ డెయిరీకీ పాల ఉత్పత్తి తగ్గే అవకాశం ఏర్పడుతుందనీ తెలిపారు. ఇప్పటికైనా సమయంతో అధికారులు స్పందించి రైతులకు సకా లంలో బిల్లులు అందే విధంగా చూడాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
ఆదివారం | డిసెంబర్ 03, 2023 | www.navatelangana.com

'6న 38వ అంబేద్కర్ స్మారకోపన్యాసం'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

అంబేద్కర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని, 6న సాయంత్రం తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీ ఆర్ ఆడిటోరియంలో భారత ‍రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 38వ స్మారకోపన్యాసం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కె.లింగయ్య, ప్రధాన కార్యదర్శి గనుమల జ్ఞానేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 'విశ్వ వైతాళికుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్' అనే అంశంపై డా. గంటా చక్రపాణి ఉపన్యాసం చేస్తా రని చెప్పారు.ఈ సభలో అంబేద్కర్ అభిమా నులు, మేధా వులు, కవులు, కళాకారులు, రచయితలు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. తమ ట్రస్ట్ గత 37 సంవత్స రాలుగా ప్రతి ఏడాది అంబేద్కర్ వర్ధంతి రోజున స్మారకోపన్యాసం నిర్వహిస్తు న్నామని, ఈ కార్యక్రమంలో ఎంతో మంది ప్రముఖులు పాల్గొంటారని వారు వివరించారు.

కోఠి డీఆర్‌సీ కేంద్రాన్ని సందర్శించిన నగర పోలీస్ కమిషనర్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

కౌంటింగ్ సజావుగా కొనసాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నగర పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య అన్నారు. శనివారం కోఠిలోని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలో గోషామహల్ నియోజకవర్గం డీఆర్‌సీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం డీఆర్‌సీ కేంద్రంలోని ఏర్పాట్లను ఆయన, నోడల్ ఆఫీసర్ ఏసీపీ వెంకట్ రెడ్డి, సుల్తాన్ బజార్ ఏసీపీ బాల గంగిరెడ్డి, సుల్తాన్ బజార్ ఇన్ స్పెక్టర్ కే ముత్తులతో కలిసి పర్యవేక్షించారు. అనంతరం వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోషామహల్ నియోజకవర్గం డీఆర్‌సీ కేంద్రంలో మూడంచెల భద్రత, పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నగరంలోని అన్ని కౌంటింగ్ కేంద్రాలలో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసి కౌంటింగ్ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గోషామహల్ నియోజకవర్గం నూతల అధికారి, ఏసిపి వెంకట్ రెడ్డి, సుల్తాన్ బజార్ ఏసిపి బాల గంగిరెడ్డి, సుల్తాన్ బజార్ ఇన్ స్పెక్టర్ కె ముత్తు, సుల్తాన్ బజార్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ రాంబాబు, ఎస్ఐ లు కిరణ్ కుమార్ రెడ్డి నరేష్, మధుసూదన్, ట్రాఫిక్ ఎస్ఐ సుధాకర్. వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి ఓ వ్యక్తి మృతి..

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

గుర్తు తెలియని వ్యక్తి రైలు పట్టాలపై పడి మృతి చెంది ఉంటాడని నాంపల్లి ప్రభుత్వ రైల్వే పోలీస్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ చెప్పారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 2వ తేదీన గుర్తుతెలియని వ్యక్తి వయసు (50) ఫతేనగర్ సనత్ నగర్ యాడ్ వద్ద రైల్వే పట్టాలపై పడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు తెలిపారు.ఇతను ఎత్తు 5.6 చామనచాయ, కోలముఖం, నలుపు తెలుపు తల వెంట్రుకలు గడ్డం మీసాలు కలిగి ఉన్నాడు అన్నారు.ఎదపై ఒక పుట్టుమచ్చ కుడి వైపు రిబ్స్ పై ఒక పుట్టుమచ్చ కలదు. నడుముకు ఒక వరుస నల్లని మొలతాడు కలదు. బట్టలు క్రీం కలర్ గ్రీన్ వైట్ రెడ్ చెక్స్ కలిగిన ఫుల్ షర్టు, బ్లూ కలర్ ఆఫ్ డ్రాయర్ క్లాసిక్, బ్లాక్ ప్యాంటు, బ్రౌన్ కలర్ బెల్టు, బ్లాక్ కలర్ శాండిల్స్ ప్యారాగాన్ విధరించి ఉన్నాడు అని తెలిపారు. ఫోన్ నెంబర్ 8712567449 సంప్రదించాలని సూచించారు.



పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డినీ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రోహిన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పులి జగన్, దిడ్డి రాంబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్ పేట

కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి

డీఆర్‌సీ సెంటర్‌ను సందర్శించిన సీపీ, కమీషనర్‌ల, పలు సూచనలు, సలహాలు.. 12 గంటల వరకు ఫలితం వచ్చే అవకాశం





నవతెలంగాణ-ఓయు

నేడు సికింద్రాబాద్ నియోజకవర్గ ఎన్నికల కౌంటింగ్ (70), కు ఓయూలో దూరవిద్య కేంద్రంలో ఉన్న క్లాస్ రూమ్ కాంప్లెక్స్‌లో డీఆర్‌సీలో ఆర్‌ఓ ఎస్.ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇక స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. హల్ నెంబర్ 1 లో 14 లెక్కింపు టేబుల్స్ ఏర్పాటు చేశారు.

ఉన్నత అధికారుల సందర్శన

ఓయూలో ఉన్న డీఆర్‌సీ కేంద్రాన్ని శనివారం మధ్యాహ్నం నగర సీపీ, నగర కమిషనర్ లు వేరు వేరుగా సందర్శించి ఏర్పాట్లు పూర్తి స్థాయిలో పరిశీ లించి అక్కడ ఉన్న ఎన్నికల నిర్వహణ అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇస్తూ చేయాల్సిన మార్పు లు చేర్పులు వివరించారు. వారి వెంట నగర సీపీ సందీప్, జీఎచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్, ఆర్ ఓ ఎల్లారెడ్డి, శాండిల్య, ఈస్ట్ జోన్ డీసీపీ సునీల్ దత్, అడిషినల్ డీసీపీ పుర్వేస్వర్ , ఓయూ ఏసీపీ సైదయ్య , చిలకగూడా ఏసీసీ జైపాల్ రెడ్డి, ఓయూ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, పాల్గొన్నారు.

తక్కువ ఓట్లు ఉండటంతో మధ్యాహ్నంకే ఫలితం

సికింద్రాబాద్‌లో 1 లక్ష 41 వేల 104 ఓట్లు పోల్ అయిన విషయం తెల్సిందే. దీనితో 14 టేబుల్స్ ఏర్పాటు చేశారు. 14 రౌండ్స్‌లో ఓట్లు లెక్కింపు చేస్తారు. మొదటి రెండు రౌండ్స్ పోస్టల్ బ్యాలెట్స్ లెక్కించడం తరువాత ఇతర ఓట్లు లెక్కించడం జరుగుతుంది. దీనితో సికింద్రాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరు అన్నది 11 నుండి 12 గంటల మధ్యలో తెలిసి పోతుంది. అభ్యర్థులు, వారి వారి కౌంటింగ్ ఏజెంట్స్ ఉదయం 7 గంటల కు డీఆర్‌సీకి చేరుకోవాలని ,సెల్ ఫోన్స్ అనుమతించబడవని చిలకగూడ ఏసీసీ జైపాల్ రెడ్డి చెప్పారు. అభ్యర్థుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ తెరిచి 8 గంటలకు లెక్కింపు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. అభ్యర్థులు, వారి వారి లెక్కింపు ఏజెంట్స్ అధికారులు ముందే చెప్పిన నిబంధనలు, సూచనలు తప్పకుండా పాటించాలని కోరారు. ఆర్‌ఓ జారీ చేసిన పాస్‌లు ఉంటేనే అనుమ తించనున్నట్లు ఏసీపీ జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం వరకు అభ్యర్థుల, అధికారుల, ఉద్యోగుల, మీడియా, సిబ్బందికి పాస్‌లు జారీ చేశా రు. గంట గంటకు ఫలితాలు అధికారికంగా ప్రకటిం చనున్నట్లు ఆర్ ఓ ఎల్లారెడ్డి పేర్కొన్నారు. ఇక అభ్య ర్థులు వారి వారి లెక్కలతో కార్యకర్తలు, సన్నిహితుల వద్ద ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి రక్షణ సమ స్యలు లేకుండా ముందస్తు గా భారీగానే బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రతి ఒక్కరూ చేనేతను ఆదరించాలి

ప్రముఖ నటి సునైనా..



నవతెలంగాణ-బంజారాహిల్స్

భారతీయ సంస్కృతిలో సిల్క్, హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని నటి సునైనా అన్నారు. శనివారం బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12లోని కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన సిండ్రెల్లా డిజైనర్ వస్త్ర ప్రదర్శన ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సునైనా ఇక్కడి హాలులో కొలువుదీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులు తిలకిస్తూ, వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగారు. సిల్క్, హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలెదని, నేటి తరం యువతలో కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారని, చేనేత అమ్మ చల్లని ఒడిలా అని నటి సునైనా అభివర్ణించారు. అయితే హ్యాండ్ లుమ్ ఉత్పత్తుల తయారీకి చేనేత కారులు శ్రమ వెల కట్టలేనిదన్నారు. ప్రతి ఒక్కరూ చేనేతను ఆదరించాలని, అప్పుడే చేనేత కారుల కష్టానికి తగ్గా ఫలితం పరోక్షంగా ఇవ్వగలమన్నారు. నిర్వాహకులు జ్యోతి చలసాని మాట్లాడుతూ ఈ నెల 6 తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శనలో దేశం లోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు, చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఆదుకోండి

కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఉద్యమకారుల సమితి విజ్ఞప్తి



నవ తెలంగాణ-అంబర్‌పేట:

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి, మలి దశలో జరిగిన ఉద్యమం లో పాల్గొని ఎంతో మంది ఉద్యమకారులు తీవ్రంగా నష్టపోయారని, వారిని గుర్తించి అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన అవసరం తెలంగాణలో వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎంతైనా ఉందని తెలంగాణ ఉద్యమకారుల సమితి చైర్మెన్ ఎస్. యాదగిరి అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సమితి సమావేశం యాదగిరి అధ్యక్షతన కాచిగూడలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ప్రపుల్ రాంరెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ మలిదశ అమరుడు శ్రీకాంతచారి డిసెంబర్ 3న తుది శ్వాస విడిచారని, ఉద్యమకారులను పూర్తిగా విస్మరించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దోర 10 సంవత్సరాల పీడ నుండి తెలం గాణ విముక్తి కాబోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కృషి చేసిన ఉద్యమ కారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అమరవీరుల కుటుంబాలను, ఉద్యమకారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరికి నెలకు రూ. 25వేలు గౌరవ ఫించన్ ఇచ్చి జీవన భృతి కల్పించాలని వారు రానున్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కో-చైర్మన్ మంచాల వెంకటస్వామి, కల్లెపు చంద్రన ప్రసాద్, హరికృష్ణ, ఉద్యమకారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్

ఆదివారం | డిసెంబర్ 03, 2023 | www.navatelangana.com

విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయం

కార్డినల్ పూల ఆంథోని



నవతెలంగాణ-బేగంపేట్

లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆత్మవిశ్వాసం కోల్పోకుండా సాధించడానికి కృషి చేయాలని కార్డినల్ పూల ఆంథోని అన్నారు. శనివారం సికింద్రాబాద్ సెయింట్ మేరీస్ పాఠశాల ఆవరణలో జరిగిన హైదరాబాద్ ఆర్చ్ డైసిస్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 13వ టాలెంట్ ఫెస్ట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న సృజనాత్మకత, ప్రతిభను వెలికితీయడానికి ఉపాధ్యాయు లు చేస్తున్న కృషిని అభినందించారు. విద్యార్థులలోని ప్రతిభ ను వెలికితీయడం తో పాటు ఆరోగ్యమైన పోటీ స్ఫూర్తిని అందించడానికి టాలెంట్ ఫెస్ట్ ఉప యోగపడుతాయన్నారు. ఫెస్ట్ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమ తులు, సర్టిఫికెట్లు అందించారు. విద్యార్థు లు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఎఈఎస్ వైస్ చైర్మెన్ యెరువ బాల శౌరెడ్డి, సెక్రటరీ రెవరెండ్ ఫాదర్ ఆంథో ని, అర్గనైజింగ్ కమిటీ రెవరెండ్ ఫాదర్ ఇన్నయ్య, రెవరెండ్ ఫాదర్లు జయరాజ్ రెడ్డి, జయ ప్రతాప్, ఉదయ్ భాస్కర్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీనే సీఎం చేయాలి

- 'సామాజిక, ప్రజాస్వామ్య ద్రోహులు ప్రొఫెసర్లు కోదండరామ్, హరగోపాల్'
- బీసీనే సీఎంగా చేయాలని ఆనాడు ఎందుకు అడగలేదు
- తెలంగాణ బీసీ సీఎం సాధన సమితి చైర్మన్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ ధ్వజం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

మలిదశ తెలంగాణ ఉద్యమంలో సామాజి క, ప్రజాస్వామ్య ద్రోహులు ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, ప్రొఫెసర్ జీ.హరగోపాల్ అని, తెలంగాణ వస్తే చాలు ఎవరు సీఎం అయినా పర్వాలేదు అనడంతో సీఎంగా ఆనాడు కేసీఆర్ ప్రమాణస్వీకారం చేశారని తెలంగాణ బీసీ సీఎం సాధన సమితి చైర్మెన్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో వినోద్ కుమార్ మాట్లా డుతూ బీసీనే సీఎంగా చేయాలని ఆనాడు ఎందుకు వారు అడగలేదని ప్రశ్నించారు. ఉమ్మడి ఏపీలో 40 ఏళ్ళ పాటు రెడ్డిలే సీఎంగా పని చేశారని, నేడు కూడా టీ-పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని సీఎంగా చేయాలని వారు కోర డం దారుణమన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లను సీఎంగా చేయమని వారు ఎందుకు కోర డం లేదని ఆయన ప్రశ్నించారు. ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చిన బీసీనే సీఎంగా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా స్వామ్యం గురించి మాట్లాడే హక్కు కోదండరామ్, హరగోపాల్‌కు లేదన్నారు. వచ్చే ఫలితాల్లో బీసీని సీఎంగా చేయకపోతే వచ్చే పార్ల మెంట్ ఎన్నికల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఏకమై అగ్రవర్ణ పార్టీలను చిత్తుగా ఓడిస్తామని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలది కీలక పాత్ర అని, అయినా రాష్ట్రానికి బీసీ సీఎం కాలేకపోయారని, ఇప్పటికైనా నేడు గెలిచే పార్టీ బీసీ సీఎంగా చేయాలని లేకపోతే తిరుగుబాటు తప్పదని హెచ్చరిం చారు. ఈ సమావేశంలో సాధన సమితి కన్వీనర్లు డా.చొప్పరి శంకర్ ముదిరాజ్, నాగుల శ్రీనివాస్, ఓం ప్రకాష్, వెంకటేష్, శివయ్య, సాయి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ దే విజయం



నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట శుక్రవారం ఓయూ జేఏసీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఎల్చల దత్తాత్రేయ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో దత్తాత్రే య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో ఎవరు గెలుస్తారనే ఓటరు నిర్ణయం ఈవీఎంలో నిక్షిప్తమై ఒక నిశ్శబ్ద విప్లవంలా కొనసాగుతుంది. నరాలు తెగే ఉత్కంఠలో మళ్ళీ గెలిచేది బీఆర్ఎస్ మాత్రమే ఎగ్జిట్ పోల్స్ కాం గ్రెస్ స్వయం ప్రకటితాలే నీటి బుడగలే బలుపు లును చూసి గెలుపు అనుకుంటే పొరపాటే ముచ్చటగా మూడోసారి ఈ రాష్ట్రాన్ని పాలిం చేది కేసీఆర్ అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ స్వయం ప్రకటిత ఎగ్జిట్ పోల్స్ తో తాత్కా లిక ఆనందాన్ని పొందుతుందని మందాల భాస్కర్ అన్నారు. ముమ్మాటికి కేసీఆర్ ఏ గెలు స్తాడని మూడోసారి ముఖ్యమంత్రి అవుతున్నాడ న్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ ఫౌం డర్ చైర్మన్ మందాల భాస్కర్, నాయకులు పస ర కొండ కిషోర్, బొమ్మ కంటి సత్యపాల్, అనిల్ ప్రజాపతి, అర్జున్,కొప్పుల ఆనంద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తున్న వేళా దళితులకు సీఎం చేసేందుకు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ అవకాశం ఇవ్వాలని టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వడ్డేపల్లి రాజేశ్వర్ ఒక ప్రకటనలో కోరారు.

నెప్కాన్ వర్క్ షాపులో సాంకేతిక శాస్త్ర చికిత్సపై అవగాహన



నవతెలంగాణ-బంజారా హిల్స్

అత్యున్నత నైపుణ్యత, అత్యాధు నిక చికిత్సా విధానాలను వెల్లడిస్తూ సాగిన ప్రతిష్టాత్మకమైన నెప్కాన్ 2023 (ఎన్ ఏపీసీఓఎన్) వర్క్ షాపులో శనివారం అమీర్‌పేటలోని ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ అవగాహన సదస్సుకు వేదికగా నిలిచింది. ఈ సదస్సులో ముఖ్యంగా అలర్జీ చికిత్స అందించే వైద్యులు తమను సంప్రదించే ప్రతి రోగితో 10 నిమిషాల పాటు మాట్లాడి పూర్తి వివరాలను సేకరించడంతో పాటూ వారి కుటుంబంలోని మూడు తరముల చరిత్రను తెలుసుకోగలిగితే 50 నుంచి 60 శాతం అలర్జీ కేసులను ఖచ్చితంగా నిర్ధారించి తగిన చికిత్స అందించడానికి వీలవుతుందని నెప్కాన్ 2023 (ఎన్ఏపీసీఓఎన్) వర్క్ షాపుకు హాజరైన నిపుణులు స్పష్టం చేశారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 4 వరకూ హైదరా బాదులో నిర్వహించిన ఈ సదస్సులో భాగం గా వారు నానా టికీ పెరుగుతున్న అలర్జీ కేసులకు తగిన చికిత్స అందించడం లో అలర్జీ స్పెషలిస్టులు కీలక పాత్ర పోషించాలని నైపుణ్యాన్ని సంతరించుకోవాల్సి ఉంటుందని నిపుణులు వివరించారు. ముందుగా రీజనల్ సిఈఓ, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ కెటి,దేవానంద్ మాట్లాడుతూ ఇలాంటి వర్క్ షాపుల ద్వారా వైద్యులు తమ తమ అనుభవాలను పంచుకొంటూ రోగులకు అందుచే చికిత్స ఏ మేరకు లాభం చేకూర్చేలా అలాగే రోగికి మేరుగైన చికిత్స అందించడానికి వీలవుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఎన్ఏపీసీఓఎన్ నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఆస్టర్ ప్రైమ్ వైద్యులు పల్మనాలజిస్టు, అలర్జీ వైద్య నిపుణులు, స్లీప్ డిజార్డర్ స్పెషలిస్టు డా.వ్యాకరణం నాగేశ్వర్ మాట్లాడుతూ అలర్జీ వ్యాధులకు నాణ్యమైన, ఖచ్చితమైన చికిత్స అందిం చడానికి రోగికి సంబంధించిన మూడు తరాల చరిత్రను తెలుసుకోవడం ఎంతో అవసరమని చెప్పారు. పఖ్యాత అలర్జీ వైద్య నిపుణులు డా.పి కె వేదాంతం మాట్లాడుతూ రోగి యొక్క అలర్జీ లక్షణాలను ఖచ్చితమైన కారణాలను గుర్తించ`డానికి అలర్జీ స్కిన్ ప్రిక్ టెస్టులు ఎంతగానో ఉపయోగ పడుతాయని చెప్పారు. పలువురు వైద్య నిపుణులు డా. సుబ్రమణ్య నటరాజన్, వల్లభబాయి పటేల్ చెస్ట్ ఇన్సిస్టి ట్యూట్ డైరెక్టర్,డాక్టర్ రాజ్ కుమార్, మాట్లాడుతూ అలర్జీ కేసులు పెరగడానికి ప్రధానంగా పెరుగు తున్న కాలుష్యం కారణమని చెప్పారు. ఇంట్రాలింఫటిక్ ఇమ్యూనోథెరపీ విధానాన్ని భారత దేశంలో అలర్జీ చికిత్సకు వినియోగించేలా చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

5

ఆదివారం | నవంబర్ 03, 2023 | www.navatelangana.com

ఘనంగా కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుక



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తన నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాల నడుమ కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకను ఆమె ప్రారంభించారు. ఉదయాన్నే పెద్ద ఎత్తున డివిజన్ ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి కార్పొరేటర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దంపతులను పూలమాల, శాలువతో సన్మానించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ..అల్వాల్ డివిజన్ సమగ్రాభివృద్ధే తన ఏకైక ధ్యేయమని తెలిపారు. తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జార్జ్ శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, సురేష్, యాదగిరి గౌడ్, సత్యనారాయణ, సాయిరాం గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభకు ఎల్లలు లేవు



- త్రివేణి పాఠశాల ప్రిన్సిపల్ సుబ్బారావు
- చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్‌కి రాష్ట్రస్థాయి అర్హత సాధించిన చింతల్ త్రివేణి విద్యార్థులు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థుల ప్రతిభకు ఎల్లలు లేవని వారు తలుచుకుంటే అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలరని త్రివేణి పాఠశాల చింతల్ బ్రాంచ్ ప్రిన్సిపల్ సుబ్బారావు అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయిలో, నగరంలోని కూకట్‌పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో శనివారం జరిగిన 31వ జాతీయ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్‌లో త్రివేణి చింతల్ విద్యార్థులు రెండు ప్రథమ బహుమతులు గెలుచుకుని అదరహో అనిపించారు. రాష్ట్రస్థాయిలో ఈనెల డిసెంబర్ 5 నుండి జరగబోయే చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ పోటీలకు అర్హత సాధించారు. (అండర్స్టాండింగ్ ఎకో సిస్టం ఫర్ హెల్త్ అండ్ వెల్ బీయింగ్) విభాగంలో విజేతలుగా నిలిచిన ఉజ్వల్, ప్రద్యుమ్న, శ్రీహిత, కీర్తనలు జిల్లాస్థాయి ప్రథమ బహుమతులను జిల్లా సైన్స్ కాంగ్రెస్ అధికారి శ్రీనివాసరెడ్డి, కోఆర్డినేటర్ శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుబ్బారావు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు ఇంతటి అరుదైన ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుబ్బారావు, సి.ఆర్.ఓ వెంకట్రావు, కిడ్స్ ప్రిన్సిపల్ నళిని విద్యార్థులను, గైడ్ టీచర్లుగా వ్యవహరించిన స్రవంతి, శ్రీనివాస్, సతీష్, సరోజ, సౌజన్యలకు పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి క్రాంతి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ యువ పర్వతారోహకుడికి రాచకొండ సీపీ అభినందన



- కోషియాస్కో పర్వతం మీద జాతీయ జెండాతో పాటు రాచకొండ సీపీ ఫోటో ప్రదర్శన

నవతెలంగాణ-మల్కాజిగిరి

ఇటీవల ఆస్ట్రేలియాలోని ఎత్తయిన కోషియాస్కో పర్వతాన్ని అధిరోహించిన తెలంగాణ యువ పర్వతారోహకుడు భూక్యా యశ్వంత్‌ను రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహన్ ఐపీఎస్ శనివారం అభినందించారు. భారత జాతీయ జెండాతో పాటుగా పర్వతారోహకుడిగా మరిన్ని విజయాలు సాధించడానికి ఎంతో తోడ్పాటు అందిస్తున్న రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహన్ ఐపీఎస్ ఫోటోను యశ్వంత్ కోషియాస్కో పర్వతం మీద ప్రదర్శించడం గమనార్హం. రాచకొండ సీపీ చౌహన్ పర్వతాలు ఎక్కడానికి ప్రోత్సాహం అందించారని, సీపీ మీద అభిమానంతో ఆయన ఫోటో ప్రదర్శించానని యశ్వంత్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పర్వతారోహణ ఎన్నో సవాళ్లతో కూడుకున్న పని అని, ఎంతో కష్టతరమైనదని అన్నారు. అటువంటి రంగంలో గొప్ప విజయాలు సాధించడం ఎంతో గర్వకారణం అన్నారు. ప్రపంచంలోని మరిన్ని ప్రఖ్యాత పర్వతాలను నిరంతర శ్రమతో దిగ్విజయంగా అధిరోహించి దేశానికి, రాష్ట్రానికి మరింత పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. మరిన్ని పర్వతాలు అధిరోదించడానికి ఆయనకు ఎల్లపుడూ అండగా ఉంటామని ఆయన తెలిపారు.



కాంగ్రెస్ పార్టీ రథ సారథి, తెలంగాణ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని శనివారం కూకట్‌పల్లి నియోజక వర్గ ఇన్‌చార్జి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం కలిశారు. ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలియజేశారు.

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కుత్బుల్లాపూర్ గడ్డ ఎవరి అడ్డగా మారుతోంది..

- నేడు తెలువనున్న అభ్యర్థుల భవితవ్యం
- బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీల మధ్య త్రిముఖ పోటీ నెలకొంది
- పోలింగ్ సరళి పై అంచనాలు చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలు ఉత్కంఠ భరితంగా ముగిసాయి. నేడు ఎన్నికల ఫలితాలు వెలువడితే ఎమ్మెల్యే అభ్యర్థుల భవిష్యత్ బయటపడనుంది. ఈ మూడు ప్రధాన పార్టీల మధ్య హెూరాహెూరీ జరిగింది. కుత్బుల్లాపూర్ గడ్డ... ఎవరిని వరిస్తుందని... ఎన్నికల ఫలితాలపై ప్రజలు ఆసక్తి కనబరిచి ఎదురుచూస్తున్నారు. ఈవీఎంలలో ఎమ్మెల్యే అభ్యర్థుల భవితవ్యం భద్రంగా ఉండగా, నేడు వెలువడనున్న ఫలితాలతో ఎమ్మెల్యే ఎవరు అనేది తేలనుంది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రధానంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ వివేకనంద్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి , బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్, త్రిమూర్తుల మధ్య ఉత్కంఠ భరితంగా ఎన్నికలు సాగినట్లు పోలింగ్ సరళిని బట్టి చూస్తే అవగతమవుతుంది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా 15 మంది బరిలో ఉన్నప్పటికీ అందులో మూడు ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య హెూరాహెూరీగా ఎన్నికలు ప్రక్రియ కొనసాగింది.

ఎవరి అంచనాలు వారివే

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గెలుపు పై ఎవరి అంచనాలు వారు వేసుకుంటున్నారు. మూడు ప్రధాన పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ సరళిని పరిశీలిస్తూ... లెక్కలు వేసుకుంటున్నారు. నియోజకవర్గంలో మొత్తం 6,99,130 ఓటర్లకు గాను 3.99,852 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 57.19 శాతం పోలింగ్ అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ మేరకు నియోజకవర్గంలోని 590 పోలింగ్ కేంద్రాల్లో జరిగిన ఎన్నికల సరళిని ప్రధాన పార్టీల అభ్యర్థులు పరిశీలన చేస్తున్నారు. ఏ పోలింగ్ బూత్‌లో ఎన్ని ఓట్లు పోలయ్యాయి. తమకు అనుకూలంగా ఎన్ని ఓట్లు వస్తాయో అంచనా వేసుకుంటున్నారు. ఎవరి అంచనాలతో వారు గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే గెలుపు తమదంటే తమదని కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు సంబరాలకు సిద్ధం అవుతున్నారు.

2014 - 2018 ఎన్నికలలో... ఎవరి మెజార్టీ ఎంత !

2014 అసెంబ్లీ ఎన్నికలలో టీడీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.పి వివేకానంద్, అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి పై 39,000 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2018 లో ఇప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కె.పి వివేకానంద్, అప్పటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పై 41,500 మెజార్టీతో గెలుపొందారు. అయితే ఈసారి మాత్రం త్రిముఖ పోటీ ఉండడంతో ఎవరు గెలిచినా తక్కువ మెజార్టీ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికలలో కుత్బుల్లాపూర్ గడ్డపై విజయం ఎవరు సాధిస్తారు. ఏ పార్టీ జండా ఎగురుతుందనని ఇప్పటికే ఈ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు. నేడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో ఈ ప్రాంత ప్రజలందరూ ఫలితాల కోసం వేయికండ్లతో ఎదురుచూస్తున్నారు.

కమలాకర్ పై దాడి చేసిన బీఆర్ఎస్ గుండాలను అరెస్ట్ చేయాలి

- ఎన్.బాలమల్లేష్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

సీపీఐ నాయకులు అరెపల్లి కమలాకర్‌ను కులం పేరుతో దూషించి, ఆయనపై దాడి చేసి తీవ్రంగా గాయ పర్చిన బీఆర్ఎస్ గుండాలపై చట్టా రీత్యా తగు చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.బాల మల్లేష్ యాదవ్, మల్కాజిగిరి మండల సీపీఐ కార్యదర్శి టి.యాదయ్య గౌడ్‌లు డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ నేతృత్వంలో నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ. సైదులును కలిసి మెమో రాండం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.బాల మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. సీపీఐ నాయకుడు అరెపల్లి కమలాకర్‌ను కులం పేరుతో దూషించి దాడి చేసిన బీఆర్ఎస్ గుండాలు మదన్ మోహన్ ముదిరాజ్, డేవిడ్, బళ్లారి కిరణ్ ముదిరాజ్, వారి అనుచరులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బాధితుడు అరెపల్లి కమలాకర్ మాదిగ అని, ఆయనను కులం పేరుతో దూషించారని చెప్పారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సపోర్టు చేస్తావా అని దాడులు చేయడం హేయమైన చర్య అని, ఈ దాడిని వారు ఖండించారు. తక్షణమే దోషులను అరెస్ట్ చేయకపోతే ఆందోళనలు చేస్తామని వారు ప్రకటించారు.



66వ జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో జహ్రా దీసావాలాకు 5 పతకాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

లయోలా కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్న జహ్రా ముఫద్దల్ దీసవాలా ఐదు పతకాలతో క్రీడా ప్రపంచంలో తనదైన ముద్ర వేసింది. న్యూఢిల్లీలోని ప్రపంచ ప్రఖ్యాత డాక్టర్ కర్ణి సింగ్ షఉటింగ్ రేంజ్‌లో 66వ జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నవంబర్ 15వ తేదీ నుంచి డిసెంబర్ 2వరకు జరిగిన షాట్‌గన్ ఈవెంట్స్‌లో జూనియర్ మహిళల వ్యక్తిగత విభాగంలో బంగారు పతకం, జూనియర్ మహిళల టీమ్ విభాగంలో బంగారు పతకం, మహిళల వ్యక్తిగత విభాగంలో రజత పతకం, మహిళల జట్టు విభాగంలో రజత పతకం, మిక్స్‌డ్ ఈవెంట్ టీమ్ విభాగంలో బంగారు పతకం సాధించింది. తెలంగాణకు చెందిన ఈ యువ షూటర్ తన నైపుణ్యాలను, క్రీడ పట్ల అంకిత భావాన్ని ప్రదర్శిస్తూ తన విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. జహ్రా హైదరాబాద్ యూనివర్శిటీలోని గచ్చిబౌలి షూటింగ్ రేంజ్‌లో రెగ్యులర్‌గా ఉంటుంది. అక్కడ ఆమె మాజీ షూటర్, జాతీయ జట్టు కోచ్ శ్రేయాన్ కపూర్ వద్ద శిక్షణ తీసుకుంటుంది. తన శిక్షణ, వ్యాయామ దినచర్యకు ప్రాధాన్యతనిస్తూ, ఆమె ప్రతిరోజూ రెండు నుంచి మూడు గంటల పాటు శిక్షణ కోసం వారానికి కనీసం నాలుగు రోజులు గడుపుతుంది. ఆమె మానసిక శ్రేయస్సుపై అదనపు దష్టిని కేంద్రీకరిస్తుంది. ఇది ఆమె విజయానికి కీలకమైన అంశం అని ఆమె అంగీకరించింది. అనేక సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ, ముఖ్యంగా ఆట మానసిక అంశంలో, జహ్రా ముందుకు సాగాలని, తన లక్ష్యాలను సాధించాలని నిశ్చయించుకుంది. తన దేశం కోసం ఒలింపిక్ కోటా పొందాలని, త్వరలో ఒలింపిక్స్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించాలనేది ఆమె కల అని తెలిపింది.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
ఆదివారం | డిసెంబర్ 03, 2023 | www.navatelangana.com

సీపీకి శుభాకాంక్షలు తెలిపిన పోలీసు అధికారుల సంఘం



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నగరంలో ప్రశాంత వాతావరణంలో పూర్తికావడంలో కీలక పాత్ర పోషించిన నగర సీపీ సందీప్ శాండిల్యకు హైదరాబాద్ సిటీ పోలీస్ అధికారుల సంఘం సభ్యులు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. శనివారం బంజారాహిల్స్‌లోని పోలీస్ కమిషనరేట్‌లో హైదరాబాద్ సిటీ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు నల్లా శంకర్‌రెడ్డి నేతృత్వంలో సీపీని కలిశారు. నగరంలో భద్రతోపాటు పలు అంశాలపై సీపీ ఆరా తీశారు. సిబ్బంది యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సీపీని కలిసిన వారిలో ఆ సంఘం సభ్యులు విక్టర్, నవీన్ కుమార్, జనార్దన్ రెడ్డి, శాంతి, శ్రీశైలంతోపాటు పలువురున్నారు.

టీవీఆర్ మోడల్ హై స్కూల్లో పీబీఎల్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

అపురూప కాలనీలోని టీవీఆర్ మోడల్ హై స్కూల్‌లో PBL (ప్రాజెక్ట్ బేస్డ్ లెర్న్) శనివారం అట్టహాసంగా జరిగింది. టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టీ.వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీమతి "లలితా కుమారి నెల్సన్" (కెమికల్ టెక్నాలజీలో రిటైర్డ్ అసోసియేషన్ ప్రొఫెసర్) ఈ కాంపిటీషన్ లో టీవీఆర్ మోడల్ హై స్కూల్, సత్యవాణి విద్యానికేతన్, బచ్పన్ చింతల్, బచ్పన్ సూరారం, టీవీఆర్ గీతాంజలి, టీవీఆర్ హై స్కూల్ చింతల్ 6 స్కూల్లో నుండి 4వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు సోషల్ సబ్జెక్టుకు సంబంధించిన విషయ పరిజ్ఞానంపై చిన్నారులు నమూనాలను తయారుచేసి వివరించారు. భారతదేశ ఔన్నత్యం గురించి దేశ ప్రధానుల వేషధారణతో అందరిని ఆకట్టుకున్నారు. ట్రాన్స్పోర్ట్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ ఫిజికల్ ఫీచర్స్ అఫ్ ఇండియా, సూర్యుని చుట్టూ ఉన్న గ్రహాల కూటమి భారత దేశపు రాష్ట్రాల ప్రాముఖ్యత, వ్యవసాయ పంటలు సారవంత భూమి వివరాలు పాడి పరిశ్రమ ఉత్పత్తులు మొదలగు వాటి గురించి చిన్నారులు అద్భుతంగా వివరించారు. సందర్శించడానికి వచ్చిన తల్లిదండ్రులు తమ పిల్లలు నమూనాలను తయారుచేసి ప్రదర్శిస్తూ వివరించారు. ఈ PBL విధానం ద్వారా తమ చిన్నారులకు ఉత్తమమైన శిక్షణ ఇస్తున్న టీవీఆర్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. తయారుచేసి సహకరించిన తల్లిదండ్రులకు, PBL నిర్వహించి నిష్ణాదులుగా తీర్చిదిద్దిన అధ్యాపక బృందాన్ని విద్యార్థిని, విద్యార్థులను టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ టీ.కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సురా రవిచంద్ర రెడ్డి అభినందించారు.

స్ప్రింగ్ హిల్స్ మొంటెస్సోరీ స్కూల్‌లో మాక్ రైతుబజార్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పాల బుగ్గల చిన్నారులు కాసేపు కూరగాయల వ్యాపారులుగా మారారు. కూరగాయల ప్రాముఖ్యతను తెలియజేస్తూ అందరిని ఆకట్టుకున్నారు. 129 సూరారం విశ్వకర్మ కాలనీలోని స్ప్రింగ్ హిల్స్ మొంటెస్సోరీ స్కూల్‌లో శనివారం చిన్నారులు నిర్వహించిన మాక్ రైతు బజార్ ఆకట్టుకుంది. అచ్చం కూరగాయల వ్యాపారుల వేశంలో వచ్చిన చిన్నారులు కస్టమర్లుగా వచ్చిన తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అబ్బురపరిచారు. పిల్లలు తమ ఇంటి నుంచి తెచ్చిన కూరగాయలు, పండ్లు, ఆకు కూరలతో స్టాళ్లను ఏర్పాటుచేసి మార్కెట్‌గా మార్చారు. కొనుగోలుదారులుగా వచ్చిన తల్లిదండ్రులు తమ పిల్లలు కూరగాయలు గురించి చెబుతుంటే మురిసిపోయారు. స్వయంగా తూకం వేసి అందించిన కూరగాయలను డబ్బులు ఇచ్చి మరీ తీసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.అరుణ మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే కూరగాయలు, పండ్ల సాగు, వాటిని విక్రయించే తీరు, వాటి ద్వారా అందే పౌష్టికాహారం వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు మాక్ రైతుబజారు నిర్వహించారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పడం కంటే నేరుగా చిన్నారులను ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం ద్వారా త్వరితగతిన విషయ పరిజ్ఞానం అలవడుతుందన్నారు. క్లీన్ అండ్ గ్రీన్‌లో భాగంగా ఐరిస్ ఫ్లోరెట్స్ పాఠశాల క్లాత్ బ్యాగ్ ల ఉపయోగాన్ని తప్పనిసరి చేసి విద్యార్థుల్లో పర్యావరణ స్పృహను పెంచుతున్నట్లు చెప్పారు. అలాగే జనపనార సంచులు, చెక్క, ఇత్తడి వస్తువులతో తయారుచేసిన హస్త కళా ఉత్పత్తులను ప్రదర్శించి ప్రోత్సహించడం జరుగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డి.రాందాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా ఉప ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ- సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో ఆదివారం జరుగునున్న ఓట్ల లెక్కింపు నకు కేంద్రాల్లో చేయవలసిన ఏర్పాట్లను త్వరగా పూర్తిచేసి సిద్ధంగా ఉండాలని అధికారులను హైదరాబాద్ జిల్లా ఉప ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. శనివారం బహదూర్పురా, నాంపల్లి, కార్వాన్, చాంద్రాయణగుట్ట,చార్మినార్, యాకుత్పురా, గోషామహల్ నియోజక వర్గాల లెక్కింపు కేంద్రాలను సందర్శించి అక్కడ చేస్తున్న ఏర్పాట్లను తనిఖీ చేశారు. కలెక్టర్ రిటర్నింగ్ అధికారులు, ప్రత్యేక అధికారులు తో మాట్లాడుతూ లెక్కింపుకు సంబంధించిన హాల్స్, కౌంటర్లు లెక్కింపు కేంద్రంలో ఏర్పాటు చేసే స్క్రీన్సు,రాజకీయ పార్టీల లెక్కింపు ఏజెంట్లకు ప్రత్యేక ఏర్పాట్లుకు సంబంధించి సూచనలు చేశారు. నేడు ఉదయం 7:30 గంటలకు అంతా సిద్ధంగా ఉండాలని 8:00 గంటలకు మొదటగా పోస్టల్ బ్యా లెట్స్ లెక్కింపు ప్రారంభించి 8:30 గంటల లోపు ముగించాలని, వెంటనే సి యుల లెక్కింపు ప్రారంభించాలన్నారు. నాంపల్లి లెక్కింపు కేంద్రంలో కలెక్టర్‌ను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు, ఈవీఎంలు ఉన్న స్ట్రాంగ్ రూములకు 24 గంటలు పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లెక్కింపు కేంద్రంలో 14 టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు, ప్రతి రౌండ్‌కు 14 సియుల లెక్కింపు జరుగుతుందని 15 నియోజకవర్గాల్లో 20 లేక 22 రౌండ్లలో లెక్కింపు పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి అభ్యర్థికి టేబుల్ కు ఒక ఏజెంట్ చొప్పున లెక్కింపు పరిశీలించడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఏజెంట్లు అభ్యర్థులు ఎవరు మొబైల్ ఫోన్స్ హాల్లోకి తీసుకురాకూడదన్నారు. ఈ లెక్కింపు ప్రక్రియ అంతయు ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం జరుగుతుందని ఎలాంటి పొరపాట్లు కు తావు లేకుండా ఏర్పాటు చేసినట్లు, సీసీ కెమెరాలు పర్యవేక్షణలో లెక్కింపు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు, ప్రత్యేక అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఇజినీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

23 వైకుంఠ ఏకాదశి పర్వదినం

- సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఈనెల 23 వైకుంఠ ఏకాదశి పర్వదిమున తేదీ ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా మల్కాజ్గిరి బృందావన్ గార్డెన్స్‌లో ద్వితీయ వార్షిక ద్వాదశ ఆవృతి సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ను శనివారం మల్కాజిగిరి సీఐ ప్రవీణ్ కుమార్ కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు ఆధ్యాత్మిక చింతన పెంపొందేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. విదేశాల్లో సైతం రోగులకు స్వాంతన చేకూరడానికి అక్కడి వైద్యులు విష్ణు సహస్రనామ పారాయణం లలితా సహస్రనామ పారాయణం వినిపిస్తున్నారని ఇదే మంచి ఫలితాలను సాధించిందని సైంటిఫిక్‌గా రుజువు అయిందన్నారు. మన భావి తరాలకు కూడా ఈ నామాలు ఉచ్చరించడం నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గారామ్, ప్రభు గుప్త, సుధాకర్ గుప్తా ,ఉష తదితరులు పాల్గొన్నారు.

యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



- మైనంపల్లి హన్మంతరావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఎన్నికలు ముగిసి పోవడంతో అభ్యర్థులు దైవ సన్నధిలో మల్కాజిగిరి ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు కాలం గడుపుతున్నారు. శనివారం యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అకాధిరంలోకి రావాలని, మల్కాజిగిరి లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలవాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో నాయకులు పిట్టల శ్రీనివాస్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మేడ్చల్-ఉప్పల్

ఆదివారం | డిసెంబర్ 03, 2023 | www.navatelangana.com

చర్లపల్లి కేంద్రకారాగారంలో మెగా మెడికల్ క్యాంపు

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి కేంద్ర కారాగారంలో మెగా మెడికల్ క్యాంపును శనివారం డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సహకారంతో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మెన్, ఇందిరాముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో జైళ్ల శాఖ ఐజీ ఆఫ్ ప్రీసన్స్ (వెల్‌ఫేయిర్ అండ్ ఇండస్ట్రీస్)ఎన్.మురళి బాబు అతిథిగా పాల్గొ న్నారు. కేంద్ర కారాగారంలో ఉన్నముద్దాయి లందరికీ ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి చికిత్సను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కేంద్ర కారాగార పర్యవేక్షణ అధికారి సంతోష్‌కుమార్ రాయి,



చర్లపల్లి సూపరింటెండెంట్ కళాసాగర్, మెడికల్ ఆఫీసర్స్ అరవింద్, సందీప్‌తో పాటుగా డిప్యూటీ సూపరింటెండెంట్ కాళిదాసు, శశికాంత్, జైలర్లు రామకృష్ణ గొట్టే, పరశురాములు, సురేష్ బాబు, సత్తయ్య, డిప్యూటీ జైలరు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములో... యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

- కాప్రా మండలంలో భూకబ్జాదారుల ఆగడాలు
- సర్వేనెంబర్ 199 లో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు
- పట్టించుకోని కాప్రా మండల రెవెన్యూ అధికారులు



నవతెలంగాణ-కాప్రా

కాప్రా మండల రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాల జోరు యథేచ్ఛగా సాగుతున్నాయని పలువురు స్థానికులు తెలిపారు. జమ్మిగడ్డ స్మశాన వాటిక సమీపంలో సర్వేనెంబర్ 199 ప్రభుత్వ భూమిలో సుమారు ఎకరా స్థలంలోఅక్రమంగా గదులను నిర్మిస్తున్నారని, కొందరు భూ కబ్జాదారులు ఎన్నికల సమయాన్ని ఆసరాగా చేసుకుని... ప్రభుత్వ భూమిలో రాత్రికిరాత్రే ఇండ్లను నిర్మిస్తున్నారని, ఇప్పటికే గత రెండు రోజులుగా జమ్మిగడ్డ స్మశాన వాటిక సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమి 199 లోపదుల సంఖ్యలో గదులను నిర్మించారని తెలిపారు. గత రెండు రోజుల్లో... రాత్రికి రాత్రి మరో 25 గదులను నిర్మించారంటే ఇక్కడ భూకబ్జాదారులు ఎంత బరితెగించారో అర్థమవుతుందన్నారు. ఇక్కడ ఓ ప్రణాళికాబద్ధంగా అక్రమ నిర్మాల వ్యవ హారం జరుగుతుంది. అయితే ఈ తంతగమంతా బహిరంగంగా జరుగుతున్న... మండల రెవెన్యూ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసిన సకాలంలో స్పందించటం లేదని స్థానికులు వాపోతున్నారు. దీంతో కబ్జాదారులు అక్రమ నిర్మాణాలను పూర్తిచేసి అందులోనే నివసిస్తున్నారని వాపోతున్నారు.

ఎన్నికల విధుల్లో అధికారులు... భూ కబ్జాదారుల ఆగడాలు

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల విధుల్లో కాప్రా మండల రెవెన్యూ అధికారులు బిజీగా ఉండగా....భూ కబ్జాదారులు ఇదే అవకాశంగా తమ ఆగడాలను ప్రదర్శిస్తున్నారు. జమ్మిగడ్డ స్మశాన వాటిక సమీపంలో రెవెన్యూ అధి. కారులు రెండు కూల్చివేస్తే.... మేము నాలుగు కడతాం... నాలుగు కూల్చివేస్తే ...మేము ఎనిమిది కడతామన్న చందంగా భూ కబ్జాదారులు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇక మండల రెవెన్యూ అధికారులు ఫిర్యాదులు వస్తేనే అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నారు తప్పితే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పుడు స్పందించకపోవడం శోచనీయం. ఇక కొందరు అధికారులు కబ్జాదారులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. ఈ దందా యథేచ్ఛగా సాగుతున్న అక్రమ నిర్మాణాలపై కాప్రా మండల రెవెన్యూ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయడంలో మినవేషాలు లెక్కిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రజోపయోగాలకు ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత మండల రెవెన్యూ అధికారులపై ఉంది. ఇప్పటికైనా జిల్లా, మండల రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని సంరక్షించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

శ్రీదుర్గామాత ఆలయం వార్షికోత్సవం

నవతెలంగాణ-కాప్రా



మల్లాపూర్ డివిజన్ పరిధి కేఎల్‌రెడ్డి నగర్‌కాలనీలోని శ్రీదుర్గామాత ఆలయం వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డిలు పాల్గొన్ని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి దర్గాల్లో బీఎల్ఆర్ ప్రత్యేక ప్రార్థనలు

పాల్గొన్న ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా



నాంపల్లి నియోజకవర్గంలోని యూసీఫీన్ దర్గాలో ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మైనారిటీ నాయకులతో కలిసి శనివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆదివారం జరగబోయే ఎన్నికల ఫలితాలలో ఉప్పల్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుపొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు బద్రుద్దీన్ రాష్ట్ర నాయకులు కటార్ల భాస్కర్, గ్రేటర్ నాయకులు సాయి జెన్‌శేఖర్, మహబూబ్ బాల్‌రెడ్డి, రాజిరెడ్డి, మక్బూల్, సయ్యద్ షేక్ రఫీక్ , నజీర్ ఖాదర్, ఇర్ఫాన్, జియా అక్రమ్ హాజీ ముధసీర్ గౌస్ కోటి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఫలితాలు... బెట్టింగ్‌ల జోరు

- ఉత్కంఠంగా మారిన ఎన్నికలు
- ఎన్నికల తంతు ఒక ఎత్తైతే.... ఫలితాల వెల్లడి మరో తంతుగా
- ఫలితాలు తమకు అనుకూలంగా ఉంటాయో లేదోనని అభ్యర్థుల్లో గుబులు
- ఫలితాల కోసం ఉత్కంఠంగా ప్రజలు ఎదురుచూపులు

నవతెలంగాణ-కాప్రా



తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల ఫలితాల నేపథ్యంలో..బెట్టింగ్‌ల జోరు ఊపందుకుంది. రాష్ట్రంలో 119 అసెంబ్లీ స్థానాలకు ఆదివారం వెలువడనున్న ఫలితాల నేపథ్యంలో... అత్యధికంగా గెలిచే పార్టీలు..ఎవరనేది తెలుగు రాష్ట్రాల్లో ఉత్కంఠంగా మారింది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారం చేజిక్కించుకుం టుందంటూ... కొందరు బెట్టింగులు కడుతుంటే మరికొందరు కాంగ్రెస్‌కు పూర్తి అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తుందని పందాలు కడుతున్నారు. ఇక బీజేపీ డబుల్ డిజిట్ దక్కించుకుంటుందని కొందరు..లేదు సింగిల్ డిజిట్‌కే పరిమితమవుతుందని బెట్టింగులు జోరుగా జరుగుతున్నాయని పలువురు స్థానికులు తెలియజేశారు. అయితే రాష్ట్రంలో ప్రజల తీర్పు ఎటు వైపు ఉంటుంది.... ఫలితాలు ఎవరికి అనుకూలంగా వస్తాయోనని ఉత్కంఠంగా ఎదు రుచూస్తున్నారు. అయితే ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినప్పటికీ ఫలితాలు ఎవరికీ అనుకూలంగా ఉంటాయోనాని అభ్య ర్థుల్లో సైతం గుబులు నెలకొంది. గత వారం రోజుల నుంచే తెలంగాణ ఎన్నికలపై తెలుగు రాష్ట్రాల్లో... పందాల జోరు పెరగగా, ఎన్నికల ముందు రోజు నుంచి 119 స్థానాల్లో గెలుపు ఎవరిది అనే అంశంపై కోట్లలో బెట్టింగ్ చేస్తున్నట్లు సమాచారం. ప్రత్యేకతగా మారిన వీఐపీల స్థానాలు ఎన్నికల్లో వీఐపీలో పోటీ చేస్తున్న నియోజకవర్గాలు బెట్టింగ్‌లో ప్రత్యేకతగా నిలుస్తున్నాయి. సీఎం కేసీఆర్ పోటీ చేస్తున్న గజ్వేల్, కామారెడ్డిలో, మంత్రి సబితాఇంద్రారెడ్డి పోటీలో ఉన్న మహేశ్వరంలో, మంత్రి మల్లారెడ్డి నియోజకవర్గమైన మేడ్చల్‌లో, ఉప్పల్లో బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ గిరిలో మైనంపల్లి హనుమంతరావు, శేర్‌లింగం పల్లి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, బంజారాహిల్స్‌ఇలా పేరున్న నాయకులు పోటీ చేస్తున్న పలు నియో జకవర్గాల్లో... బెట్టింగులు జోరందుకున్నట్లు సమాచారం. ఇక బెట్టింగులు కూడా కొన్ని నియో జకవర్గా లకు పరిమితం కాగా, మరి కొన్ని బెట్టింగ్‌లు రాష్ట్రంలో అధికారం ఎవరు చేజెక్కించుకుంటారనే స్థాయిలో జరుగుతున్నాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి భారీ ఎత్తున ఫోన్లలో బెట్టింగులు జరుగు తుండటం గమనార్హం. పదివేల నుంచి లక్షల్లో పందాలులి తెలంగాణ ఎన్నికల్లో బెట్టింగులకు స్థాయిని బట్టి జరుగుతున్నాయి. కొందరు లక్షల్లో బెట్టింగ్ లు కాస్తుండగా, మరికొందరు వేళలో డబ్బులు కాస్తు న్నారు. ప్రధానంగా ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని నమ్మకంతో... రూపాయలు మూడు లక్షలు, రెండు లక్షలు, లక్ష వరకు బెట్టింగ్‌లు వేస్తున్నారు. ఇక గ్రామాల స్థాయిల్లో కొందరు రూ10 వేల నుంచి 50 వేల వరకు పందెం కాస్తున్నారు. ఇక గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో...బెట్టింగ్ మరింత ఆసక్తిగా మారింది. ఈ ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ ప్రాంత నివాసితులు ఎక్కువగా ఉండటంతో... ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది బెట్టింగ్ కాస్తారా అంటూ కొందరు సవాళ్లు విసురుతున్నారు. ఇక కొందరు కాంగ్రెస్ పార్టీకి 80 సీట్లు పక్కాగా వస్తాయి బెట్టింగ్ కాస్తరా.... అంటూ చర్చలకు దిగుతున్నారు. అయితే మూడోసారి బీఆర్ఎస్‌ని ప్రజలు గెలిపిస్తారంటూ లెక్కలు వేసుకొని మరి చెబుతూ... పందాలు కాస్తు న్నారు. ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న వేల....ఈ బెట్టింగులు ఎవరి కొంప ముంచుతాయో తెలియని పరిస్థితి ఉంది. గురువారం జరిగే ఎన్నికల తంతు ఒక ఎత్తైతే.... ఫలితాల వెల్లడి మరో తంతుగా మారింది. ఈ నేపథ్యంలో డిసెంబర్ మూడో తేదీన విలువడే ఫలితాల కోసం రాష్ట్ర ప్రజలందరూ ఉత్కంఠంగా ఎదురుచూసే పరిస్థితి ఉందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
ఆదివారం | డిసెంబర్ 03, 2023 | www.navatelangana.com

ఓట్లలెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు

- సీపీ డీ.ఎస్ చౌహాన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఓట్లలెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేసినట్టు రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఆదివారం ఉదయం నుంచి ప్రారంభంకానున్న నేపథ్యంలో రాచకొండ సీపీ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం, ఇబ్రాహీంపట్నం సీవీఆర్ కళాశాలలోని భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో చేయాల్సిన భద్రతా ఏర్పాట్ల మీద సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాచకొండ పరిధిలో పోలీసులు



చేసిన భద్రత ఏర్పాట్ల వల్ల ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగాయని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కేంద్ర బలగాలతోపాటు పలు విభాగాల అధికారులు, పోలీసులు ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమయంలో విధుల్లో ఉంటారని పేర్కొన్నారు. ఎల్.బీ.నగర్ జోన్ డీసీపీ సాయి శ్రీతో పాటు ఇతర అధికారులు కమిషనర్ వెంట ఉన్నారు.

ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-కీసర

మేడ్చల్ జిల్లాలో 3న జరిగే ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో సర్వం సిద్ధం చేసినట్లు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు.శనివారం కీసర మండలం, బోగారం గ్రామంలోని హెూలీమేరి ఇంజనీరింగ్ కాలేజీలో ఐదు నియోజక వర్గాల స్ట్రాంగ్ రూమ్స్ తో పాటు కౌంటింగ్ హాల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ రోజున ఐదునియాజక వర్గాలకి 2439 పోలింగ్ కేంద్రాలు కలిపి మొత్తం రౌండ్స్105కి, కౌంటింగ్‌కి ,116, టేబుల్స్‌కి ఏర్పాటు చేసి ప్రతి టేబుల్‌కి మైక్రో అబ్జర్వర్లు, కౌంటింగ్ సూపర్వైజర్‌లు, కౌంటింగ్ అసిస్టెంట్లు అలాగే పార్టీ ఏజెంట్ల తో పాటు మంది రెవెన్యూ సిబ్బంది ఉంటారని తెలిపారు. కౌంటింగ్ రోజున నిఘానీడలో పటిష్ఠ భద్రత



కల్పిస్తున్నామని అన్నారు. (43)మేడ్చల్, 584, పోలింగ్ కేంద్రాలు, 21 రౌండ్స్, కౌంటింగ్ టేబుల్స్,28, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ టేబుల్స్ -04, (44)మల్కాజ్‌గిరి, 429, పోలింగ్ కేంద్రాలు,21,రౌండ్స్, కౌంటింగ్ టేబుల్స్ 20, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ టేబుల్స్-02, (45)కుత్బులాపూర్,590 పోలి ంగ్ కేంద్రాలు, 21 రౌండ్స్‌కి కౌంటింగ్ టేబు ల్స్ 28. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ టేబుల్స్-02, (46)కూకట్‌పల్లి, 418,పోలింగ్ కేంద్రాలు, 21రౌం డ్స్, కౌంటింగ్ టేబుల్స్ 20. పోస్టల్ బ్యా లెట్ కౌంటింగ్ టేబుల్స్-01, (47)ఉప్పల్ ,418, పోలింగ్ కేంద్రాలు,21 రౌండ్స్ కౌం టింగ్ టేబుల్స్ 20, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ టేబుల్స్-02, ఈసారి పోస్టల్ బ్యాలెట్లకు ప్రత్యేకంగా టేబుళ్ల ఏర్పాటు చేశామన్నారు.. ఈవీఎంల కౌంటింగ్ పూర్తయ్యేలోపు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తిచేయాలని నిర్ణయించారు. ఒకవేళ ఈవీ ఎంల ఓట్ల లెక్కింపు పూర్తయ్యే లోగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తికాకుంటే, చివరి రౌండ్ ఈవీఎంల లెక్కింపును నిలిపేసి పోస్టల్ బ్యా లెట్లను లెక్కిస్తారు. ఆ తర్వాతే చివరి రౌండ్ ఈ వీఎంల లెక్కింపు చేపట్టాలని ఎన్నికల సంఘం నిర్ణయించిందన్నారు. ఈసారి ఐదు నియోజక వర్గాలకుగాను దాదాపు 9889, పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకున్నారన్నారు. కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ విజ యేందర్ రెడ్డి పాల్గొన్నారు.

నిండని గర్భిణికి పురుడు పోసిన కీసర 108 సిబ్బంది

నవతెలంగాణ-కీసర్

అత్యవసర పరిస్థితుల్లో నెలలు నిండని గర్భిణికి కీసర 108సిబ్బంది పురుడు పోశారు. కీసర మండల పరిధిలోని దమ్మాయిగూడలో నివాసముంటున్న సయ్యద్ జరీనా బేగం 6 నెలల గర్భిణి ఇంట్లో మెట్లు దిగుతుండగా కాలు జారీ మెట్ల మీద పడిపోయింది. ఆమెకి తీవ్ర కడుపు నొప్పి రావడంతో వెం టనే 108కు సమాచారం అందిచ్చారు. కీసర 108 సిబ్బంది ఈఎమ్‌టీ సిబ్బంది వెంటనే హుటహుటీన సంఘటన స్థలానికి చేరుకొని గర్భిణి మహిళను అంబులెన్స్ వాహనంలో ఆమెకి అత్యవసర వైద్య పరీక్షలు నిర్వహించి, కడుపులోని బిడ్డ కదలికలు సరిగా లేవు అని గమనించిన సిబ్బంది వెంటనే 108 కాల్ సెంటర్‌లో ఉన్న వైద్యుడుకి గర్భిణీ మహిళ పరిస్థితిని ఫోన్‌లో వివరించారు. డాక్టరు చేసిన సూచనలను, సక్రమంగా అమలు చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో ఆమెకి అందించాల్సిన వైద్యాన్ని సమర్ధవంతంగా అందిస్తూ ఆమెని నగరంలో గాంధీ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో నాగారం సమీపంలో నొప్పులు రావడంతో నెలల నిండని గర్భిణీ ప్రసవం చెయ్యాల్సి వచ్చింది. సిబ్బంది ఆమెకీ నార్మల్ డెలివరీ చేసి తల్లి, బిడ్డల్ని ఇద్దరిని కాపాడారు., నెలల పూర్తీగా నిండని బిడ్డకు అంబులెన్స్‌లో సీపీఆర్ అప్పుడే పుట్టిన మగ బిడ్డకు ఎదుగుదల సరిగా లేకపోవడంతో హార్ట్‌బీట్ తక్కువగా ఉండి, శ్వాస తీసుకోవడం



ఇబ్బందులు గమనించి ఆ శిశువుకి సీపీఆర్, అనే ప్రక్రియ చేస్తూ బిడ్డ పరిస్థితిని డాక్టర్లుకు వివ రించారు. అనంతరం డాక్టర్లు తగిన చికిత్స నిర్వహించారు.గర్భిణీని,బాబును కాపాడిన కీసర 108సిబ్బందిని డాక్టర్లు అభినందించారు.

జలమండలికి పీఆర్‌ఎస్ఐ నేషనల్ అవార్డు

- **వరుసగా నాలుగో సారి నేషనల్ అవార్డు కైవసం**
- **హర్షం వ్యక్తం చేసిన ఎండీ దానకిశోర్**

నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలికి ఈ ఏడాది మరో పురస్కారం వచ్చింది. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్‌ఎస్ఐ) నేషనల్ అవార్డు - 2023 జలమండలి గెలుచుకుంది. పీఆర్‌ఎస్ఐ నిర్వహించిన ఇంటర్నేషనల్ పబ్లిక్ రిలేషన్స్ ఫెస్టివల్ - 2023 లో 'కాఫీ టేబుల్ బుక్' కేటగిరీలో రెండో బహుమతి లభించింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, ఎన్టీపీసీ, ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ (ఐఐఎం), ఇతర మల్టీనేషనల్ కంపెనీలతో పోటీ పడి అవార్డును దక్కించుకుంది. ఈ అవార్డు ప్రదాన కార్యక్రమం నవంబర్ 27న ఢిల్లీలో జరిగింది. ఈ పురస్కారం రావటంపై మేనేజింగ్ డైరెక్టర్ దానకిశోర్ హర్షం వ్యక్తం చేశారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో జలమండలి పీఆర్వో సుభాష్, ఓఎస్డీ పీఆర్వో మనోహరాచారి పురస్కారాన్ని ఎండీకి శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన వారిని అభినందించారు.

గతేడాది రెండు పీఆర్‌ఎస్ఐ అవార్డులు

గతేడాది సైతం పీఆర్‌ఎస్ఐ నిర్వహించిన పలు పోటీల్లో జలమండలికి రెండు అవార్డులు దక్కాయి. వివిధ కేటగిరీల్లో నిర్వహించిన పోటీల్లో ఉత్తమ కమ్యునికేషన్ క్యాంపెయిన్, ప్రజా అవగాహన విభాగాల్లో జలమండలి మొదటి, మూడో బహుమతి గెలుచుకుంది. జలమండలి పీఆర్‌ఎస్ నేషనల్ అవార్డు గెలుచుకోవడం వరుసగా ఇది నాలుగోసారి కావడం విశేషం.

ఈ ఏడాది అయిదో అవార్డు

కాగా జలమండలి ఈ ఏడాది ఇప్పటికే 4



అవార్డులు గెలుచుకుంది. మార్చి 18న వరల్డ్ వాటర్, మే 1న ఉత్తమ యాజమాన్య, జులై 5న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ), ఆగస్టు 1న గ్లోబల్ ఇన్నోవేషన్ ఇన్ వాటర్ టెక్నాలజీ - 2023 అవార్డులు వచ్చాయి. తాజా అవార్డుతో మొత్తం జలమండలి ఈ ఏడాది 5 పురస్కారాల్ని తన ఖాతాలో వేసుకుంది. ఈ కార్యక్రమంలో ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ పీఆర్వో మధుసూదన్ పాల్గొన్నారు.

ప్రగతిభవన్‌లో ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుని ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి , ఎన్నికల ఇన్‌ఛార్జిలు రావుల శ్రీధర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.



-నవతెలంగాణ-కాప్రా

రాంపల్లిలో ఘనంగా అయ్యప్ప పడిపూజ

నవతెలంగాణ-కీసర్



నాగారం మున్సిపాలిటీ రాంపల్లి గ్రామంలోని పూల పల్లి బాలయ్య ఫంక్షన్ హాల్‌లో 18వ మహా పడి పూజను వైభవంగా కంటేకార్ గవాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరయ్యారు. అనంతరం అయ్యప్ప స్వామి మాలదరణ వేసుకున్న భక్తులు పూజ కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. అయ్యప్ప స్వామి పాటలు ,నృత్యాలు ఎంతగానో అలరిం చాయి. పూజ కార్యక్రమంలో గురుస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

వైన్‌షాప్ అనుమతి రద్దు చేయాలని కాలనీ వాసుల ఆందోళన



నవతెలంగాణ-ఉప్పల్

రామంతాపూర్ నుండి అంబర్‌పేట వెళ్లే బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న వైన్ షాప్ ను రద్దు చెయ్యాలి అని కోరుతూ పరిసర కాలనీ వాసులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఇప్పటికే బార్ ఏర్పాటు చెయ్యడం తో మహిళాలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఇదికాక మరో వైన్ షాప్ ఏర్పాటు చెయ్యడం ఏంటి అని కాలనీ వాసులు ప్రశ్నింస్తున్నారు. వెంటనే వైన్ షాప్ ఏర్పాటును రద్దు చేసులోవాలని వారు డిమాండ్ చేశారు.

ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు

నవతెలంగాణ-కీసర్



కార్తీక మాసం సందర్భంగా చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయంలో భారీ ఎత్తున సత్యనారా యణ స్వామి వ్రతాలు నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాం తాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామి వారిని దర్శించు కున్నారు.అనంతరం దేవాలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మెన్ మల్లారపు లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

భాగ్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జేటీసీ పాండురంగ నాయక్



నవతెలంగాణ- సిటీ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ జాయింట్ కమిషనర్ పాండురంగ నాయక్ చార్మినార్ మహిమాన్విత భాగ్యలక్ష్మి మందిరాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి జేటిసి భాగ్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయం ప్రకారం భాగ్యలక్ష్మి ఆలయం ట్రస్ట్ శశికళ స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల్లో బండ్లగూడ ఆర్టీవో సదానందం పాల్గొన్నారు. ప్రతి ఏటా దీపావళి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఆయన నాయక్ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL
I.A.NO.626 OF 2023
IN
O.S.NO. 81 OF 2023

BETWEEN:
SRI AMARNATH REDDY RAMI REDDY
... PETITIONER/PLAINTIFF
AND
M/s.DELIGHT INFRA And others
...RESPONDENTS/DEFENDANTS

To
R/D-2. MUCHINTALA PAVAN KUMAR REDDY, S/o Muchintala Janardhan Reddy, Aged about 46 years, Occ: Private Employee, R/o Plot No.8-2-248/A/1, House No.4, VST Colony, Nagarjuna Hills, Opp: Blue Dart Courier, Punjagutta, Hyderabad – 500 034.
R/D-3. M.BALU KUMAR REDDY, S/o M.Satya Reddy, Aged about 38 years, Occ: Business, R/o Flat No.404, 4th Floor, Sree Salasar Gardenia, Spring Field Colony, Jeedimetla, Medchal-Malkajgiri District-500 055.

NOTICE

The Petitioner/Plaintiff had filed the above suit for Specific Performance and Declaration of Registered Sale Deed Dated 31.03.2021 Bearing No.6216/2021 and Registered Sale Deed Dated 06.04.2022 Bearing No.5154/2022 as null, void and not binding on the Petitioner/Plaintiff in respect of (1) Suit Schedule-A Property i.e., All that the land admeasuring 5485.05 sq.mts out of Ac.3.08 Gts in Sy.Nos.18P, 21 & 22P situated at Kompally Village, Gandimaisa mma- Dundigal Mandal, Medchal-Malkajgiri District and bounded on NORTH: Sy.Nos.28 & 29, SOUTH: Sy.Nos.19 & 20, EAST:Sy.No.18 Part of Vendors and WEST: 40 Feet Wide Road followed by Land of Vendors and (2) Suit Schedule-B Property i.e., All that the Semi-Finished Flat No.504 in Fifth Floor, A-Block in Delight Fortune, admeasuring 1700 sft including common areas along with Car Parking together with undivided share of land 63 sq.yds in Sy.Nos.18P, 21& 22P situated at Kompally Village, Gandimais amma-Dundigal Mandal, Medchal-Malkajgiri District and bounded on NORTH : Open to Sky followed by Flat No.505-A, SOUTH: Open to Sky followed by Flat No.503-A, EAST: Entrance and Corridor, WEST:Open to Sky against the Respondents /Defendants which includes you. Along with the suit, the Petitioner/ Plaintiff had filed the above I.A. seeking to restrain the Respondents /Defendants from alienating or otherwise encumbering the Suit Schedule Property. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above I.A. and the matter is posted to 28.12.2023 at 10.30 a.m. Therefore you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/- S.ARVIND REDDY
ADVOCATE,
#3-6-286/C/F2/718, RKS Apartments, Hyderguda, Himayatnagar, Hyd – 500029.
Phone:9966552328

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE; RANGA REDDY DISTRICT, AT: AMANGAL
I.A.No.392 OF 2017
IN
O.S.NO.203 OF 2008

BETWEEN:
K.Uma Rani & another,
.....Petitioner/Plaintiff
AND
A.Chandramouli & Others
.....Respondents/Defendants

To,
11.RakasiSurender Reddy, S/o.R. NarayanReddy, Age: 63 yrs, Occ: Business, R/o.H.No.16-2-754/A /13 Plot.No.13, A.P.A.U Colony, Asman Gadh, Gaddiannaram,Hyd-500036
12.Jagadish Singh, S/o Satyanarayan Singh, Age: 39 yrs, Occ: Pvt Employee, R/o.H.No.9-2-287/5/7/ Langar House Hyderabad-500 008
(Respondents Nos. 11 & 12)

NOTICE

Please take notice that the above mentioned IA.No392/2017 is filed by the petitioner/Plaintiff against you Respondent/Defendants No.11 & 12 seeking appointment of an AdvocateCommissioner to divide the suit schedule properties by meets and bounds with the help of a surveyor from the Office of MRO, kadthal village, Amangal mandal, Ranga Reddy District in Os No.203/2008 and the same stands posted to **15.12.2023** for your appearance either in person or through your Advocate on the above said date by **10:30 am,** before the Hon'ble Junior Civil Judge, Ranga Reddy District at Amangal, otherwise the case will be decided as per law. Hence, this Notice.

(By order of the Hon'ble Court)
Dr.B.SHAI REDDY
ADVOCATE
Flat No.G-3, SRI SAI NIVAS APTS H.No.17-98, Kamala Nagar, Dilsukhnagar, Hyderabad.060.
sayeebuchi@gmail.com
Cell: 9441186886

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE;CITY CIVIL COURT AT : HYDERABAD
O.S. No. 5743 OF 2022

BETWEEN:
1) Dasari Sujatha W/o Dasari Ravindra Babu,Aged about 61 Years, Occ: House wife,
2) Dasari Anuj S/o Late Dasari Ravindra Babu,Aged about 29 Years, Occ: Pvt. Employee
Both are residing at R/o. H. No. 8-2350/A/20, Flat No. 401, Plot No-19,Road No-3, Banjara Hills, Hyderabad, T.S. – 500034.
…PLAINTIFFS
AND
1. Mandal Revenue Officer, O/o. Khairtabad, Hyderabad.
2. All Concerned
…Defendants No 1 & 2

Whereas the Plaintiffs above named field the case against the Defendants herein under to declare the Plaintiffs as the Legal Heir of the Late Ravindra Babu Dasari, S/o. Somashekar Rao who died on 14/09/2021 at H. No. 8-2350/A/20, Flat No. 401, Plot No. 19, Road No.3, Bajarahills, Hyderbad-500034., and the same was posted to 28/12/2023. The "ALL CONCERN" is therefore directed to appear before the above court either in person or through your pleader with your defense if any at 10.30 AM on the above said date, failing which the above suit will be heard and determined ex-parte.

//BY ORDER OF THE HON'BLE COURT//
M/s. N. PRABHAT,
Advocates,
O/o. Flat No. 203, 2 nd Floor, D. No 1-424 to 426, Sai Plaza, Union Bank of India Building, Mettuguda, Secunderabad – 500017.
Cell No. 9125125199.
Counsel for the PLAINTIFFS

IN THE COURT OF THE HON'BLE ADDI JUNIOR CIVIL JUDGE CUM VII ADDI M.M JUDGE RANGA REDDY DISTRICT
AT :HAYAT NAGAR
O.S.NO: 966 OF 2022

BETWEEN:
Smt Jitender Kour and Others.
.....PLAINTIFFS
AND
Smt.Jangam Reddy Mounica and Others. .... DEFENDANTS

To,
1.Smt.Jangam Reddy Mounica, D/o.Late .Sri J.Ramachandra Reddy, W/o.V.Jagan Mohan reddy, R/o.Flat No.101, Rasthogi Royale, Building No.399,Street No.8, Kakatiya Hills,Madhapur, Ranga reddy Dist D1
2.Smt.Jangam Reddy Saraswathamma, W/o.Late Sri J.Ramchandra Reddy, R/o.Flat No.403, Suryaniketan Apts, Chikkadpally, Musheerabad, Hyd ... D2
3.Smt. Jangam Reddy Vaishnavi, D/o.Late Sri J.Ramachandra Reddy , W/o. Rami Reddy gari Vamshi Krishna,R/o.TRTNo.1192 Near Police Station,Sanath Nagar, Hyderabad D3

Whereas the above named plaintiffs filed the above suit against you and others inspite of summons sent to you through court and post ,the same were retuned un served, hence you are here by informed that the above suit stands posted to 22-12-2023 at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
M/s.K.Venugopala Chary,
Advocate,
O/0.Flat No.2, Block 4,HIG(OG), APHB Baghlingampally, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT.
AT: AMANGAL
I.A.No. 393 OF 2017
IN
O.S.NO 203 OF 2008

BETWEEN:
K.Uma Rani & another,
.....Petitioner/Plaintiff
AND
A.Chandramouli & Others
.....Respondents / Defendants

To,
11.RakasiSurender Reddy, S/o.R. NarayanReddy, Age: 63 yrs, Occ: Business, R/o.H.No.16-2-754/A/13 Plot.No.13, A.P.A.U Colony, Asman Gadh,Gaddiannaram,Hyd-500 036
12.Jagadish Singh, S/o Satyanarayan Singh, Age: 39 yrs, Occ: Pvt Employee, R/o.H.No.9-2-287/5/7/ Langar House Hyderabad-500 008
(Respondents Nos.11 & 12)

NOTICE

Please take notice that the above mentioned IA.No.393/2017 is filed by the petitioner/Plaintiff against you Respondent/Defendants No.11 & 12 seeking final decreein pursuance of the preliminary decree and Commissioner reportfor allotment of 1/5th share each for the petitioners/plaintiffs in the suit schedule properties in O.S.No.203 /2008and the same stands posted to **15.12.2023** for your appearance either in person or through your Advocate on the above said date by **10:30 am,** before the Hon'ble Junior Civil Judge, Ranga Reddy District at Amangal, otherwise the case will be decided as per law. Hence, this Notice.

(By order of the Hon'ble Court)
Dr.B.SHAI REDDY
ADVOCATE
Flat No.G-3, SRI SAI NIVAS APTS H.No.17-98, Kamala Nagar, Dilsukhnagar, Hyderabad.060.
sayeebuchi@gmail.com
Cell: 9441186886

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT, AT : HAYATHNAGAR
O.S.No: 31 OF 2021

BETWEEN:
V.Narsimha Reddy & others
.....Plaintiffs
And
Mohammed Osman Ali, & Others
.....Defendants

To,
Defendant No: **4.**Smt.S.Bharathi, W/o.S.Sudhakar Reddy, Aged about 63 years, Occ: Business, R/o.H.No.16-1-2836, Opp.S.B.H. Colony. Saidabad, Hyderabad.
5.Smt.V.Kausalya Devi,W/o Raghuma Reddy. Aged about 58 years, Occ: Household, R/o.Plot No.138, Sripuram Colony, Hyd

The above-mentioned Plaintiff has filed the present suit for Declaration of Registered Documents as null and void and not binding on plaintiffs against the Defendants. As per the orders passed by this Hon'ble court, I am issuing this Publication in news paper to the Defendant Nos: 4 & 5, S.Bharathi and V.Kausalya Devi, in the above Suit. Hence You are hereby required to appear before this Hon'ble court on **21-12-2023 at 10:30.A.M.** either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

//BY ORDER OF THE COURT//
M/S.P.SRIDHAR
K.LAVANYA
ADVOCATES
11-13-43. Road No.1, Alakapuri Colony, HYDERABAD
Cell: 9848944637

IN THE COURT OF THE CHIEF JUDGE: CITY CIVIL COURT, HYDERABAD
T.R.O.P.No. 61 OF 2023

Between:
T. VENKAT RAO ... Petitioners
AND
CHINTALA NAVEEN KUMAR, and others ... Respondents

NOTICE

To,
1. Marpadga Ramesh Reddy, S/o. Marpadga Padma Reddy, Aged about 60 years,R/o. Laxmi Sowbhagya Residency, H.No.3-4-678, Vittalwadi, Hyderabad.
.... RESPONDENT No.2

Please take Notice that the above said Petitioner had filed an Transfer Petition against you on the file of **Hon'ble chief judge court, Civil Court, Hyderabad vide TR.O.P.No 61/2023,** Transfer petition is posted on 20.12.2023 for your appearance. Please be present in the court on the above said date either in person or through your authorized representative at 10.30 A.M. on 20.12.2023, failing which, the Hon'ble Court shall pass appropriate orders placing you exparte.

//BY THE ORDER OF THE COURT//
SRI.B.GOPAL KRISHNA,
K. SANDEEP,
ADVOCATES.
H.No:3-6-145/9/1/2, First Floor, Street No.17, Himayathnagar,
Cell : 9246888669,9014703889

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT : SURYAPET
S.OP.No.02 OF 2023

Between:
1.గుండాల సులోచన
2.గుండాల నిఖిల్
3.గుండాల పూర్విక
(2 & 3 వారు మైనర్స్ అయినందున తల్లి అయిన గుండాల సులోచన గార్డియన్/ సంరక్షురాలిగా ఉన్నారు) ....వాదులు
మరియు
1.అపోలో హాస్పిటల్ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్ అపోలో ఫార్మసి జూబ్లిహిల్స్ సీనియర్ మేనేజర్ HR.అపోలో హెల్త్ సెంటర్, హైదరాబాద్.
2.ఎవరికైన అభ్యంతరం ఉంటే.
....ప్రతివాదులు

పైన పేర్కొన్న వాదులకు మొదటి వారికి భర్త,రెండు మరియు మూడవ వారికి తండ్రి అయిన గుండాల లింగయ్య మరణించినందున వాదులు Succession Certificate కొరకు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు సూర్యాపేట యందు ప్రతివాదులపై S.OP. ఫైల్ చేసినారు.ఇట్టి కేసు వాయిదా తేది:14.12.2023 రోజున ప్రతివాదుల హాజరు నిమిత్తము ఉన్నది. ప్రతివాదులకు ఏమైన అభ్యంతరములు ఉన్నచో మీరు స్వయంగా కానీ, మీ అనుమతి పొందిన న్యాయవాది గారి ద్వారా కానీ సదరు తేదిన ఉదయం 10.30 ని॥లకు కోర్టువారి ముందు హాజరై మీ అభ్యంతరములు/ఆక్షేపణలు తెల్పుకొనవచ్చును. లేనిచో కోర్టువారు తదుపరి చర్యలు చట్ట ప్రకారం తీసుకొందురు.
(కోర్టువారి అనుమతితో)

ఇట్లు
దపుకు మల్లయ్య
రేగట్టె శంకరయ్య
దపుకు వంశీ
అడ్వకేట్స్,సూర్యాపేట.
సెల్: 9948245650.

సూర్యాపేట,
తేది:02.12.2023.

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE, HAYATHNAGAR, RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S.No. 522 OF 2020

Between:-
V.Narsimha Reddy & Others
.....Plaintiffs
AND
G.laxmmama & others
.....Defendants

To,DefendantNo:2.Smt.S.Bharathi, W/o.S.Sudhakar Reddy, Aged about 63 years, Occ: Business, R/o.H.No.16-1-28/36, Opp.S.B.H. Colony, Saidabad, Hyderabad.
3.Smt.V.Kausalya Devi, W/o. Raghuma Reddy, Aged about 58 years, Occ: Household, R/o.Plot No.138, Sripuram Colony, Hyd.

The above-mentioned Plaintiff has filed the present suit for Declaration of Registered Sale Deeds as null and void and not binding on the plaintiffs against the Defendants. As per the orders passed by this Hon'ble Court I am issuing this Publication in Newspaper to the Defendant Nos: 2 & 3, Smt.S.Bharathi & V.Kausalya in the above Suit. Hence You are hereby required to appear before this Hon'ble Court on **15-12-2023 at 10.30A.M.** either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

// By order of the Court //
M/s.P.SRIDHAR
K.LAVANYA
Advocates
11-13-43, Road No 1. Alakapuri Colony, HYDERABAD
Cell: 9848944637

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT, AT : HAYATHNAGAR
O.S.No: 550 OF 2020

BETWEEN:
V.Narsimha Reddy & others
And
.....Plaintiffs
Maragowni Rohini & Others
.....Defendants

To,
Defendant No: 2.S.Pandu, S/o.S.Venkaiah. Aged about 71 years, Occ: Rtd. Employee, R/o.H.No.11-8, New Gaddiannaram. Dilsukhnagar, Hyderabad.
3.Smt.S.Bharathi, W/o.S.Sudhakar Reddy, Aged about 63 years, Occ: Business, R/o.H.No.16-1-28/36, Opp.S.B.H.Colony, Saidabad, Hyd

The above-mentioned Plaintiff has filed the present suit for Declaration of Registered Documents as null and void and not binding on plaintiffs against the Defendants. As per the orders passed by this Hon'ble court, I am issuing this Publication in news paper to the Defendant Nos:2 & 3, S.Pandu and S.Bharathi in the above Suit. Hence You are hereby required to appear before this Hon'ble court on **21-12-2023 at 10:30A.M.** either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

//By order of the Court//
M/s.P.SRIDHAR
K.LAVANYA
Advocates
11-13-43, Road No 1, Alakapuri Colony, HYDERABAD
Cell: 9848944637

ప్రకటన

In the court of the Prl Junior Civil Judge, Gudivada, Krishna Dist.
I.A. 915 / 2022
in
O.S. 33 / 2020

Between:-
1.గుమ్మడి బాల గంగాధర్ తిలక్ (Died)
2.గుమ్మడి విజయ
3.మద్దినేని స్వరూప
4.సరనాల స్వప్న
And
1.గుమ్మడి స్వర్ణకుమారి (Died)
2.గుమ్మడి వెంకట్రావు
3.గుమ్మడి రోచస్ మతి శోభ కృష్ణ విజయ లక్ష్మీశ్వరి
4.గుమ్మడి బాపినీడు చౌదరి
5.వెలే శ్రీనివాసరావు
6.మజ్జి పరమేశ్వర రెడ్డి
7.గుమ్మడి కృష్ణ కుమారి
To,
1.మజ్జి పరమేశ్వర రెడ్డి S/o. గురు మూర్తి రెడ్డి R/o. Door No. **8-6-560**, వనస్థలిపురం, శ్రీనివాసపురం కాలని, రంగారెడ్డి జిల్లా

పై నెంబరు గ్రంధము లో 6 వ ప్రతివాది కి ఎన్నో పర్యాయములు నోటీసులు జారీ చేసినను పుచ్చుకోనందున యిందుమూలముగా 6 వ ప్రతివాది కి తెలియచేయునది ఏమనగా పై నెంబరు గ్రంధము ది: 29-12-23 తేది ఉదయం 10:30 ని॥లకు మీరు స్వయముగా కానీ, మీ అడ్వకేటు ద్వారా కాని, హాజరై కాని మీ ఆక్షేపణలు మరియు వాదనలు దాఖలు చేసుకొనవలయును. లేనిచో పై నెంబర్ గ్రంధము లో మీ పరోక్షమున తదుపరి ఉత్తర్వులు జారీ చేయబడునని యిందుమూలముగా మీకు తెలయచేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము
Smt. U. Ch. Jhansi Lakshmi
Advocate
Jagannadha Towers, Petimeda, GUDIVADA - 521 301
Contact: 9502396193

c
m
y
k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
ఆదివారం | డిసెంబర్ 03, 2023 | www.navatelangana.com

ఎంటమాలజీ డిపార్ట్మెంట్‌తో సమావేశమైన కార్పొరేటర్



నవతెలంగాణ- సంతోష్ నగర్

ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి, ఎంటమాలజీ డిపార్ట్మెంట్‌తో శనివారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈకార్యక్రమానికి భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి, ఎంటమాలజీ డిపార్ట్మెంట్ ఎస్సీ శ్రీనివాస్, ఏఈ భారతి, మహేష్, నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సరూర్ నగర్ పరిసరాలలో గుర్రపు డెక్క విపరీతంగా పెరిగిందన్నారు. దీంతో కాలనీలలో విపరీతమైన దోమల సమస్య వచ్చిందన్నారు. ఈ దోమల వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే గుర్రపు డెక్కను తొలగించాలని ఎంటమాలజీ డిపార్ట్మెంట్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో సిబ్బంది , నాయకులు పాల్గొన్నారు.

'ఎన్నికల కౌంటింగ్‌కు సర్వం సిద్ధం'



నవతెలంగాణ - ధూల్ పేట్

ఈ నెల 3న రాష్ట్ర శాసనసభ ఎన్నికల చివరి ఘట్టం ఓట్ల లెక్కింపు కౌటింగ్ ప్రక్రియకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ కమల నెహ్రూ పాలిటెక్నిక్ మహిళా కళాశాలలోని డి ఆర్ సి కేంద్రంలో అసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చార్మినార్ శాసనసభ నియోజకవర్గం-66 ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జీ హెచ్ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టీ. వెంకన్న తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ హాల్లో 202 ఈవీఎంలకు సంబంధించి 14 టేబుల్స్‌ను ఏర్పాటు చేసి, 15 రౌండ్లలో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి టేబుల్‌కు ఒక్క మైక్రో అబ్జర్వర్, ఒక్క కౌంటింగ్ సూపర్వైజర్, ఇద్దరు సహాయకులను ఏర్పాటు చేశామన్నారు.

పోలైన ఓట్లు 97.830..

చార్మినార్ నియోజక వర్గం పరిధిలో మొత్తం 226117 మంది ఓటర్లు ఉండగా..97.830 ఓట్లు పోలైనట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు, చర్యలు చేపట్టామన్నారు. కౌంటింగ్ సంబంధించి ప్రత్యేక పాసులు కలిగి ఉన్న వారిని మాత్రమే కేంద్రంలోకి అనుమతి ఇస్తామన్నారు. కౌంటింగ్ హాల్లోకి అభ్యర్థులు, ఏజెంట్లు, సిబ్బందితో పాటు ఎవరికి మొబైల్ ఫోన్ల అనుమతి లేదన్నారు. కౌంటింగ్ సంబంధించి రౌండ్‌ల వారీగా సమాచారం అందించేందుకు ప్రత్యేక మీడియా పాయింట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా జరిగేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. చాంద్రాయణ గుట్ట, బహదూర్ పుర నియోజక వర్గాల కౌటింగ్ కేంద్రాలు బండ్ల గూడ అరోరా కళాశాలలో ఏర్పాటు చేశామని ఆయా నియోజక వర్గాల ఆర్ఓ లు తెలిపారు. గోషామహల్ నియోజక వర్గం కోటి మహిళా కళాశాలలో, కార్వాన్ నియోజక వర్గం మాసబ్ టాంక్ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్నామని ఆ నియోజకవర్గాల ఆర్ఓ లు పేర్కొన్నారు. సమయానికే కౌంటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు.

అలియాక్సిస్ ఇండియా డివిజినల్ సీఈఓ, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యునిగా అరవింద్ చంద్ర

నవతెలంగాణ-సిటీబ్యూరో

అలియాక్సిస్ ఇండియా కొత్త డివిజనల్ సీఈఓ, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యునిగా అరవింద్ చంద్ర పదవీ బాధ్యతలు స్వీకరించారు. అలియాక్సిస్, ప్రపంచంలో ఇన్వొంటివ్ ఫ్లూయిడ్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్ ద్వారా నీరు, ఎనర్జీని యాక్సెస్ చేసే ప్రముఖ సంస్థ, అరవింద్ చంద్రను ఎగ్జిక్యూటివ్ కమిటీకి స్వాగతించింది. భారతదేశ అలియాక్సిస్ ఇండియా (ఆశీర్వాద్ పైప్స్) కొత్త డివిజనల్ సీఈఓగా అరవింద్ చంద్ర నేరుగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎరిక్ ఒల్సేన్‌కి నివేదిస్తారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ "అరవింద్ చంద్ర డైనమిక్ నాయకత్వంలో మా భారతీయ వ్యాపారం ఈ తదుపరి అధ్యాయం కోసం మేం చాలా సంతోషిస్తున్నాం. విస్తత శ్రేణి పరిశ్రమల్లో వద్ధి, లాభదాయకతను ముందుకు తీసుకెళ్ళడంలో అరవింద్ తన 30 ఏండ్ల గ్లోబల్ ట్రాక్ రికార్డ్‌తో ఆకట్టుకున్నాడు. రాబోయే సంవత్సరాల్లో అలియాక్సిస్‌కు భారతదేశం అధిక వద్ధి మార్కెట్‌గా ఉంది. భారతదేశం ఎదుర్కొంటున్న నీటి సవాళ్లను పరిష్కరించడానికి అలియాక్సిస్‌లో చేరడం నాకు చాలా ఆనందంగా ఉంది. ఆశీర్వాద్ బందంతో కలిసి, మేం మా కస్టమర్‌లు ఆశించే అధిక-నాణ్యతతో కూడిన పరిష్కారాలను అందిస్తున్నందున, స్థిరత్వం, ఆవిష్కరణ రెండింటిపై బలమైన దష్టితో వద్ధిని అందిస్తాం' అని తెలిపారు.

అయ్యప్ప పూజలో సబితా ఇంద్రారెడ్డి





నవతెలంగాణ - బడంగ్‌పేట్

2023 సార్వత్రిక ఎన్నికల అనంతరం మొదటిసారిగా జల్‌పల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలో పాల్గొనడానికి విచ్చేసిన మంత్రి సబితా ఇంద్రారెడ్డికి, సూరెడ్డి కుటుంబ సభ్యులు, అయ్యప్ప స్వాములు కలసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేవాలయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరిగిందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తి భావం కల్గి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు యంజాల జనార్దన్, స్థానిక ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్ లక్ష్మి నారాయణ, నాయకులు సూరెడ్డి సత్తిరెడ్డి, భూషణ్, పటేల్, నిరంజన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సబితమ్మ విజయాన్ని ఎవరూ ఆపలేరు : డానియేలు



నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి విజయాన్ని ఎవరూ ఆపలేరని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు భలే డానియల్ అన్నారు. శనివారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డానియల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ వైపు చూపుతున్నా, రాష్ట్రంలో విజయం సాధించేది బీఆర్ఎస్ పార్టీనే అని ధీమా వ్యక్తంచేశారు. మహేశ్వరంలో నియోజక వర్గంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి గెలుపు ఖాయం అని ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధి వైపు ప్రజలు ఉన్నారని పేర్కొన్నారు.



'మానస' లో దివ్యాంగుల దినోత్సవం

నవతెలంగాణ - చైతన్యపురి

మానస చిన్నారుల ఆరోగ్య, వైకల్యాల అధ్యయన సంస్థలో డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం 'దివ్యాంగుల కోసం ఐక్యరాజ్య సమితి నిర్దేశిత సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు' అనే అంశంపై సెమినార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ పౌష్టిక ఆహార సంస్థ సీనియర్ శాస్త్రవేత్త డా. భానుప్రకాష్ రెడ్డి హాజరై మాట్లాడారు. దివ్యాంగులకు సమాన హక్కులు ఉన్నాయని, వారిని సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో సమ్మిళితం చేయాలని పేర్కొన్నారు. తనకు స్వయంగా శారీరక వైకల్యం ఉన్నప్పటికీ తన కుటుంబం, మిత్రుల సహకారం కారణంగా జీవితంలో, ఎంచుకొన్న వృత్తిలో ఎదగటానికి వైకల్యం అడ్డురాలేదని వివరించారు. శారీరక దివ్యాంగులు కొంతవరకు తమ అవసరాలను గుర్తించి అడగ గలుగుతారని అయితే మానసిక దివ్యాంగులకు తమ అవసరాలపై సైతం అవగాహన ఉండకపోవచ్చుని, అలాంటి మానసిక దివ్యాంగులపై మరింత ప్రత్యేక శ్రద్ధ, వారికోసం సంపూర్ణ సమాజ చేయూత అవసరమని పేర్కొన్నారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ప్రణవ్ ఎంటర్ప్రైజెస్ ప్రొప్రయిటర్ ఎం. ఎస్. చంద్రకాంత్ సాగర్ మాట్లాడుతూ..తనకు పుట్టుకతోనే తీవ్ర అంగవైకల్యం ఉన్నప్పటికీ ఏడు సంవత్సరాల వయస్సులో హాస్టల్‌లో చేరి, 22 సంవత్సరాల వయస్సులో ఇద్దరు ఉద్యోగులతో చిన్న సంస్థ ఏర్పాటు చేసానని, నేడు తనవంటి దివ్యాంగుల కొందరికి ఉద్యోగ అవకాశం కల్పించడం సంతృప్తికరంగా ఉందని ఆనందర వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మానస సంస్థ కోశాధికారి మదన్ మోహన్ రెడ్డి, మానస డైరెక్టర్ మెర్సీ మధురిమ, మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ లింగాల లక్ష్మి, విద్యార్థులు, వారి తల్లి తండ్రులు, మానస సభ్యులు, స్వచ్ఛంద సేవకులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష పుష్పార్చనలో ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ - నాగోల్

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన లక్ష పుష్పార్చన కార్యక్రమానికి వామన ఆశ్రమ మహా స్వామీజీ, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మహిళా విభాగం ప్రథమ మహిళ ఉప్పల స్వప్నలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమానికి రావడం వలన మనసు ఎంతో ప్రశాంతంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, శైలజ, మణిమాల, అనిత, జయ శ్రీ, అర్చన, వీణ కుమారి, తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ పబ్బా చంద్రశేఖర్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ కటకం శ్రీనివాస్, అడ్వైజర్ ముత్యాల సత్తయ్య, యువజన అధ్యక్షుడు రవికుమార్, ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్ బోనగిరి శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభు పాండయ్య గుప్తా, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
ఆదివారం | డిసెంబర్ 03, 2023 | www.navatelangana.com

గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ - సంతోష్ నగర్

చంపాపేట్ డివిజన్ పరిధిలోని చెక్‌పోస్ట్ ఫుట్‌పాత్‌పై గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన ఐఎస్‌సదన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే.. పోలీస్ పెట్రోలింగ్ చేస్తుండగా కాలనీ సమీపంలోని ఫుట్ పాత్‌పై ఓ వ్యక్తి పడిపోయి ఉన్నట్లు గమనించారు. వెంటనే దగ్గరకు వెళ్లి పరిశీలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు తెలిసింది. అతని వయసు సుమారు (55) ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మధుయాష్కీ గౌడ్
20వేల మెజార్టీతో గెలుపొందుతారు

- ఎల్బీనగర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజశేఖర్



నవతెలంగాణ- వనస్థలిపురం

ఎల్బీనగర్ నియోజక వర్గంలో ఉత్కంఠ భరితంగా కొనసాగిన ఎన్నికల బరిలో కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ పదివేల నుంచి 20 వేల మెజార్టీతో గెలు పొందుతారని ఆ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజశేఖర్ ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అతి తక్కువ 43% పోలింగ్ అవ్వడంతో.. గెలుపు ఓటములు తారుమార వుతున్నాయని, కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 పథకాలతో పాటు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు ఉండటంతో మధుయాష్కీ గెలుస్తాడని ధీమా వ్యక్తం చేశాడు.

ఆంజనేయ స్వామిని దర్శించుకున్న మధుయాష్కీ



నవతెలంగాణ - సంతోష్ నగర్

ఎల్బీనగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్, చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్, కార్యకర్తలు అభిమానులు సభ్యులతో కలిసి చంపాపేట్ డివిజన్ కర్మన్ ఘాట్ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



రేవంత్ రెడ్డి ఇంటి వద్ద నేతల సందడి



నవతెలంగాణ - సంతోష్ నగర్

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత వెలువడిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వచ్చింది. పలువురు అభ్యర్థులు, నాయకులు జూబ్లీహిల్స్‌లోని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నివాసానికి వచ్చి ఆయన్ను కలిశారు. తమ నియోజకవర్గాల్లో పోలింగ్ సరళిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయనే అంశంపైనే వారు చర్చించినట్టు తెలిసింది. ఓట్ల లెక్కింపు వరకూ ఈవీఎంల భద్రతపై అప్రమత్తంగా ఉండాలని నేతలంతా అభిప్రాయపడ్డారని సమాచారం. పలు ఎగ్జిట్ పోల్స్ అంచనాలు కాంగ్రెస్ కు అనుకూలంగా ఉన్నందున ప్రభుత్వ ఏర్పాటు ఖాయమని పార్టీ వర్గాలు తెలిపాయి. పీసీసీ అధ్యక్షుడిని కలిసిన వారిలో ఎల్బీనగర్ నియోజకవర్గం పోచమ్మ కమిటీ కో కన్వీనర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వజీర్ ప్రకాష్ గౌడ్, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



నవతెలంగాణ - చైతన్యపురి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తేల్చి చెప్పడం జరిగిందన్నారు. ఈ నెల 9న ఎల్బీస్టేడియంలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు.

నవతెలంగాణ - బడంగ్ పేట్

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని బంజారా హిల్స్‌లోని ఆయన నివాసంలో శనివారం బడంగ్‌పేట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగురింత నర్సింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయపల్లీ రాఘవేందర్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.





చదువుకున్నవారే ఎక్కువ..!

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఓటు హక్కు వినియోగించుకోవడంలో వెనకపడ్డ వారిలో అత్యధికంగా చదువుకున్నవారే ఉండడం ఆశ్చర్యకం మైన విషయం. ఖైరతాబాద్ నియోజకవర్గంలోనీ ఆరు డివిజన్ల పరిధిలోపోలైన ఓట్లు1,54,146 మాత్రమేననీ ఎన్నికల్లో నమోదైన తుది పోలింగ్ శాతాన్ని ఈసీ శుక్రవారం వెల్లడించింది. నియోజకవర్గం పరిధిలో పురుషులు 79, 507, స్త్రీలు 74,626, ఇతరులు 13 మందితో కలిపి మొత్తం 1,54,146 ఓటు హక్కును వినియోగించుకోగా 52.07 శాతం పోలింగ్ నమోదైనట్లు వెల్లడించారు. నేడు ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోట్ల విజయ భాస్కర్ స్టేడియంలో ప్రత్యేక భద్రపరిచి నిఘా నీడలో భారీ భద్రతతో లెక్కింపు జరగనున్నట్లు ప్రకటన చేశారు. ఎన్నికల కమిషన్ ప్రతిరోజు ప్రత్యేక సంచికల ప్రచురణతో పాటు ప్రసారమాధ్యమాల్లో నిత్యం ఓటు హక్కు వినియోగించుకోవాలని నెలల తరబడి నుండి ప్రచారం చేసిన విద్యావంతులు యువత ఓటు వేయడానికి సుముఖత చూపలేదు. ప్రభుత్వ పథకాలు ప్రభుత్వం అందించే ఇతర కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ ఇది మా జన్మ హక్కు అని విర్రవీగే వారు ఓటు హక్కు కూడా తమ జన్మ హక్కు అనేది మరిచిపోవడం విడ్డూరంగా ఉందని అధికారులు నిర్విరామంగా కృషిచేసి వారి విధులను సక్రమంగా నిర్వహించారని పాలక, ప్రతి పక్ష, స్వచ్ఛంద సేవకులు, సామాజిక వేత్తలు అధికారుల పనితీరులో భేష్ అంటున్న ప్రజల్లో మాత్రం మార్పు కనిపించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుందని వారి అభిప్రాయాలను వ్యక్తపరచారు. విద్యావంతులు యువత మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు పోలింగ్ బూతుల కూ రాకుండా కొంతమంది మాత్రం సాయంత్రం సమయం లో వచ్చి రాత్రి 9 అయిన వారి ఓటు హక్కును వినియోగిం చుకుని వారు.. షాపులు తెరవగానే దొరకదు ఈరోజే చివరి రోజు అన్నట్టు భారీగా వెళ్లి బారులు తీరి మరి కొనుగోలు చేసిన వారు ఓటు హక్కు మాత్రం ఆ ఉత్సాహాన్ని చూపకపోవడం నిదర్శనమని ప్రపంచ దేశాలకు పేరు పొందిన హైదరాబాద్ నగరం ఖైరతాబాద్ నియోజక వర్గంలో అత్యల్పంగా కేవలం 52 శాతం పోలింగ్ జరగడం నిజంగా సిగ్గుచేటని ఇంతమంది విద్యా వంతులు ఉన్న కనీసం 70,80 శాతం పోలింగ్ జరగకపోవడం నిజంగా ఓటర్ల ఓటమిగా గుర్తించివచ్చన్నారు. ఆదిలాబాద్, ఖమ్మం, మెదక్ లాంటి జిల్లాలో 80% పైగా పోలింగ్ జరిగితే తెలంగాణ రాష్ట్రానికే గుండెకాయ లాంటి హైదరాబాద్‌లో మాత్రం ఇంత తక్కువగా ఓటింగ్ జరగడం విడ్డూరంగా ఉందని వారి అభిప్రాయాన్ని తెలిపారు.

పద్మారావు గెలుపు కోసం 101 కొబ్బరికాయలు



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు భారీ మెజారిటీ తో గెలవాలని రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో రావాలని శనివారం చిలకలగూడ కట్టమైసమ్మ పోచమ్మ దేవాలయంలో పూజలు నిర్వ హించారు. అమ్మవారికి నూట ఒక్కకొబ్బరికాయలు కొట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 1001 వెయ్యి కొబ్బరికాయలు అమ్మవారికి సమర్పిస్తామని వారు ప్రార్థించారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు రాజేందర్ జలందర్ రెడ్డి, సుందర్, గౌడ్ శ్రీను,డైమండ్ శ్రీను ,టీవీ శ్రీను, వెంకట్, శ్రీధర్,సతీష్ శంకర్, సాయి పాల్గొన్నారు.

ఎల్బీనగర్‌లో పోలింగ్ 50 శాతం దాటలేదు



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో పోలింగ్ 50 శాతం దాటలేదు. ప్రధాన రాజకీయ పార్టీలు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఓటర్సును పోలింగ్ బూతుల వద్దకు తీసుకెళ్లి ఓట్లు వేయించుకోవడంలో విఫలమయ్యారు. డివిజన్ స్థాయి నాయకులు ఓటర్స్‌ను పట్టించుకోలేదు. వారికి ఓటర్ స్లిప్స్ అందించక పోవడం, ఓటు వేయాలని కోరకపోవడంతో నగరంలో ప్రజలు ఓట్లు వేయడానికి ఆసక్తి చూపలేదు. వేల మంది ఓటర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి గ్రామాలకు తరలి వెళ్లారు. మునుగోడు, నల్లగొండ, నకరికల్, నియోజకవర్గాల గ్రామాలకు తరలి వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో ఎల్బీనగర్‌లో పోలింగ్ శాతం 50 శాతం దాటలేదు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో పురుషులు ఒక లక్ష 49 వేల ఎనిమిది వందల ఇరవై ఏడు మంది, మహిళలు 1,41,492 మంది, ఇతరులు 28 మంది ఓటర్సు తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. మొత్తం ఎల్బీనగర్ నియోజకవర్గంలో రెండు లక్షల 91347 మంది ఓట్లు వేశారు. 49.07% పోలింగ్ జరిగింది.

పోలింగ్‌పైన దృష్టి పెట్టలేకపోయారు..

నాయకులు ముఖ్యంగా ఎన్నికల ప్రచారం పైన దృష్టి పెట్టారు కానీ ..పోలింగ్ పైన దృష్టి పెట్టకపోవడంతో అన్ని రాజకీయ పార్టీలు విఫలం చెందాయి. ఎన్నికల ప్రచారంలో నాయ కులు పార్కులలో ఓటర్స్‌ను కలుసుకోవడం, ప్రధాన రోడ్లపై రోడ్ షో చేశారు. రోడ్డుపై వెళున్న ఓటర్స్ కు, ఇండ్లలో ఉన్నటువంటి వాళ్లకు చేతులు ఊపుతూ తమకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అదే విధంగా బైక్ ర్యాలీలు కూడా నిర్వహించారు. ఓటర్లను ఆకట్టుకోవడా నికి అనేక విధాలుగా ప్రచారం చేసి, చివరకు ఓట్లు వేయించుకోవడంలో నాయకులు వైఫల్యం చెందారు. బస్తీల పైన దృష్టి పెట్టిన రాజకీయ పార్టీలు..కాలనీలో ఉన్న ఓటర్స్ పైన దృష్టి పెట్టలేదు. ఈ ఎన్నికల్లో కొంతమంది పేర్లు గల్లంతయ్యాయి. ఈ కారణాల వలన పోలింగ్ శాతం తగ్గిపోయింది. ఏదేమైనా ప్రధానంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్యనే పోటీ ఉంటుంది. ఎవరు గెలిచినా రెండు, మూడు వేల తేడా ఓట్లతోనే గెలుపు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఎల్బీనగర్‌లో ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారి పంకజం ఆధ్వర్యంలో ఈ నెల 3న ఆది వారం సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో పూరిస్థాయిలో పోలీస్ బందోబస్తు మధ్య ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. తొలుత పోస్టల్ బ్యా లెట్లు లెక్కించిన అనంతరం ఓట్ల లెక్కింపు చేప ట్టను న్నారు. ఈ ఓట్ల లెక్కింపులో ఏ పార్టీకి చెం దిన అభ్యర్థికి అదృష్టం వరిస్తుందో చూడాలి మరి.



ఎన్నికల కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల నిబంధనల ప్రకారం కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ చేపట్టారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్.కె.జైన్, అమన్ మిట్టల్, కౌంటింగ్ ప్రత్యక అబ్జర్వర్లు కూకట్ పల్లికి హిమన్షు వర్మ, ఉప్పల్ దశరథ్ దెబ్బర్మ, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ ఆధ్వర్యంలో ఎన్నికల కౌంటింగ్ సిబంది ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 5 నియోజక వర్గాలకు మొత్తం 2439 పోలింగ్ కేంద్రాలకు గాను 508 కౌంటింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేసినట్టు తెలిపారు. ఇందులో కౌంటింగ్ పర్యవేక్షకులు 161, కౌంటింగ్ అసిస్టెంట్స్, 177, మైక్రో అబ్జర్వర్లు 170 మంది ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులతో పాటు రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)కు ఓటెత్తిన జనం

- ఓటుకు, నోటుకు అతీతంగా సీపీఐ(ఎం)కు ప్రజాధారణ
- నేడు ఓట్ల లెక్కింపులో తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో హెూరా హెూరీగా జరిగిన ఎన్నికల పోరులో సీపీఐ(ఎం) పార్టీ తన చత్తాచాటింది. మండలంలోని కార్మిక రంగానికి చెందిన కార్మికులు, గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్మికులు, సీపీఐ (ఎం) నాయకులు, కార్యకర్తలు, రైతులు,అభిమానులు ఇబ్రహీంపట్నం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగుడాల యాదయ్య అభ్యర్థిత్వాన్ని స్వాగదిస్తూ...సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసినట్లు ప్రజా వినికిడి. ఓటుకు నోటు రాజ్యమేలుతున్న నేటి సమాజంలో బూర్జువా పార్టీలకు అతీతంగా ప్రజలు స్వచ్ఛందంగా సీపీఐ(ఎం) పార్టీకి ఓటు వేయడం ప్రజాస్వామ్య స్వేచ్ఛను బతికించినట్లు ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

కోషియాస్కో పర్వతం మీద రాచకొండ సీపీ ఫోటో ప్రదర్శన



నవతెలంగాణ - హయత్‌నగర్

ఇటీవల ఆస్ట్రేలియాలోని ఎత్తయిన కోషియాస్కో పర్వతాన్ని అధిరోహించిన తెలంగాణ యువ పర్వతారోహకుడు భూక్యా యశ్వంత్‌ను రాచకొండ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహన్ అభినందించారు. పర్వతారోహకుడిగా మరిన్ని విజయాలు సాధించడానికి ఎంతో తోడ్పాటు అందిస్తున్న రాచకొండ కమిషనర్ ఫోటోను యశ్వంత్ కోషియాస్కో పర్వతం మీద ప్రదర్శించడం గమనార్హం. ఈ సందర్భంగా యశ్వంత్ మాట్లాడుతూ రాచకొండ సీపీ పర్వతాలు ఎక్కడానికి ప్రోత్సాహం అందించారని, సీపీ మీద అభిమానంతో ఆయన ఫోటో ప్రదర్శించానని తెలిపారు. అనంతరం కమిషనర్ వ రా ట్ా డ ం త ా పర్వతారోహణ ఎన్నో సవాళ్లతో కూడుకున్న పని అని, ఎంతో కష్టతరమైనదని అన్నారు. అటువంటి రంగంలో గొప్ప విజయాలు సాధించడం ఎంతో గర్వకారణం అన్నారు. ప్రపంచంలోని మరిన్ని ప్రఖ్యాత పర్వతాలను నిరంతర శ్రమతో దిగ్విజయంగా అధిరోహించి దేశానికి, రాష్ట్రానికి మరింత పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. మరిన్ని పర్వతాలు అధిరోదించడానికి ఆయనకు ఎల్లపుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

గాయత్రి నగర్ బ్యాంక్ కాలనీలో పర్యావరణ ర్యాలీ

నవతెలంగాణ - వనస్థలిపురం

డిసెంబర్ 2 యాంటీ పొల్యూషన్ డేను పురస్కరించుకుని బీఎన్‌రెడ్డి డివిజన్ గాయత్రి నగర్ బ్యాంక్ కాలనీలో ఊ కిడ్స్ స్కూలు ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులచే పర్యావరణ ర్యాలీ నిర్వహించారు. బ్యాంక్ కాలనీ, జక్కిడి నగర్ కాలనీ వీధుల్లో జరిపిన ర్యాలీకి జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1984 డిసెంబర్ 2 అర్ధరాత్రి మధ్యప్రదేశ్ భోపాల్ గ్యాస్ లీక్ ప్రమాదం జరిగిన రోజు అని, ప్రమాదం కారణంగా 15వేల మంది ప్రజలు ఆ విష వాయువులను పీల్చి నిద్రలోనే చనిపోయారన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి దుర్ఘటనలు చోటుచేసుకోకుండా పరిశ్రమల యాజమాన్యాలకు, ప్రజలకు అవగాహన కల్పిస్తూ తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలంటూ ఆ తేదీని యాంటీ పొల్యూషన్ డే గా జరుపుకోవడం మొదలైందన్నారు. విష వాయువులను నిలువరించే ఔషధ మొక్కలు ప్రతి ఇంటి పెరట్లో పెంచుకోవడం అలవాటుగా చేసుకోవాలన్నారు. ప్రతినిత్యం ఔషధీయ



సమిధలు, ఆవు పిడకలతో అగ్నిహెూత్రం చేసుకోవడం ద్వారా విషవాయువులు, వైరస్‌లు, దోమలు, ఈగలు లాంటి వ్యాధికారక క్రిముల దాడినుంచి బైటపడగలమని అన్నారు. ర్యాలీ సందర్భంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్, రసాయన రంగులు లేకుండా అట్టముక్కలు, కాగితాలు, సహజ రంగులతో విద్యార్థులను మేకప్ చేసిన విధానం బాగుందంటూ స్కూల్ యాజమాన్యంను అభినందించారు. ప్రకృతిని కాపాడి తమ భవిష్యత్‌ను కాలుష్యం నుండి కాపాడాలంటూ ర్యాలీలో విద్యార్థులు నినదించారు. ర్యాలీలో వీధుల్లోని ప్రజలకు తులసి, ఉసిరి లాంటి ఔషధ మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఊ కిడ్స్ స్కూల్ యాజమాన్యం ఎన్ సి వెంకటాచారి, ఎన్ సి కృష్ణ కుమారి, మనోహర్, జ్యోతిర్మయి, ఉపాధ్యాయులు వైష్ణవి, స్వాతి, మౌనిక, పూర్ణిమ, భవ్య, భావన, విద్యార్థులు, చిన్నారులు పాల్గొన్నారు.